




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 4 ఏప్రిల్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 18 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలు మార్ఫింగ్



## 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి

# ఎకో పార్క్!




- -ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా
- -హెచ్‌సీయూ 1600 ఎకరాల్నీ కలిపి ఏర్పాటు
- -సింగపూర్ నైట్ సఫారీ, న్యూయార్క్
- -సెంట్రల్ పార్కుల తరహాలో వసతులు
- -హైదరాబాద్‌కే తలమానికంగా నిర్మాణం
- -భాగస్వాములతో సంప్రదింపులకు యోచన
- -ముగ్గురు మంత్రులతో కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్):** కంచ గచ్చిబౌలిలో ప్రపంచంలోనే అతి పెద్ద పర్యావరణ పార్కును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోందా!? అక్కడి 400 ఎకరాల్లోనే కాకుండా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విస్తరించిన 1600 ఎకరాలనూ కలిపి సింగపూర్‌లోని నైట్ సఫారీ, న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్క్ తరహాలో 2000 ఎకరాల్లో అతి పెద్ద ఎకో పార్కును ఏర్పాటు చేయనుందా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే జవాబిస్తున్నాయి ప్రభుత్వ వర్గాలు. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివాదాన్ని పరిష్కరించి, భూముల విషయంలో ముందుకు వెళ్లేందుకు భాగస్వాములందరితో చర్చించడమే ధ్యేయంగా ముగ్గురు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉంటారు. హెచ్‌సీయూ ఎగ్జిక్యూటివ్ కమిటీ,

### మా ఆదేశాలు పాటించకపోతే..

# సీఎస్ జైలుకే!





- -మీరు దానినే కోరుకుంటే మేం ఏమీ చేయలేం
- -వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది
- -కంచ గచ్చిబౌలి వ్యవహారంలో సుప్రీం వ్యాఖ్యలు
- -సీఎస్ అక్కడ పరిశీలించి 16లోపు నివేదిక ఇవ్వాలి
- -2-3 రోజుల్లోనే వంద ఎకరాల నరికివేతా!?
- -హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో విస్తుపోయే అంశాలు
- -నెమళ్లు, జింకలు పారిపోయినట్లు ఫొటోలున్నాయ్
- -తదుపరి ఆదేశాలిచ్చే దాకా పనులొద్దు: సుప్రీం

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్):** కంచ గచ్చిబౌలిలో చెట్లను తొలగించి అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరమేంటి? ప్రభుత్వం పర్యావరణ శాఖ నుంచి అనుమతి తీసుకుందా? చెట్ల నరికివేత కోసం అటవీ అధికారులనుంచి అనుమతులు పొందారా? రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో అధికారులను నియమించాల్సిన అవసరమేంటి? వారికి అడవుల గురించి ఉన్న అనుభవమేంటి? అక్కడ నరికిన చెట్లతో ఏం చేస్తోంది? వీటన్నిటిపై నివేదిక సమర్పించాలి. – సుప్రీం ధర్మాసనం

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో తమ ఆదేశాలు అమలు చేయకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా బాధ్యులవుతారని, జైలుకు వెళతారని సుప్రీం కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. అక్కడే చెరువు సమీపంలో తాత్కాలికంగా నిర్మించే జైలుకు వెళ్లాల్సి ఉంటుందని, దానినే కోరుకుంటే తాము చేసేదేమీ ఉండదని, ఎవరూ సహాయం చేయలేరని హెచ్చరించింది. ఇది తీవ్రమైన అంశమని, చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించింది. ప్రజా ప్రతినిధుల అనర్హత పిటిషన్లను విచారించడానికి సంసిద్ధమవుతున్న జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జి మాసిహ్ ధర్మాసనం దృష్టికి కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అమికస్ క్యూరీ, న్యాయవాది పరమేశ్వర్ గురువారం ఉదయం తీసుకెళ్లారు. దీనిని సుమోటోగా తీసుకుని అత్యవసరంగా విచారించాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. దానిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. వివాదాస్పద స్థలానికి స్వయంగా వెళ్లి.. పరిశీలించి.. మధ్యాహ్నం మూడున్నర గంటల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని హైకోర్టు రిజిస్ట్రార్

## బీజేపీ తీరుతో దేశానికి వినాశనమే

### భారత భూభాగాన్ని చైనా ఆక్రమించినా పట్టించుకోవడం లేదు: రాహుల్ గాంధీ


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3(అక్షరం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీల వెన్నెముక లేని రాజకీయాలతో మన దేశానికి వినాశనమేనని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. నాలుగు వేల కిలోమీటర్ల భారత భూ భాగాన్ని చైనా ఆక్రమించినా పట్టించుకోవడం లేదని, ఇప్పుడు మిత్రదేశం అంటూనే అమెరికా 27% ప్రతీకార (రెసిప్రోకల్) టారిఫలు విధించిందని.. వీటిపై మోదీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.గురువారం లోక్‌సభ జీరో అవర్‌లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. చైనాతో 75 ఏళ్ల దౌత్య సంబంధాలను పురస్కరించుకుని వేడుకలు జరపడాన్ని తప్పుపట్టారు. కాగా రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ దీటుగా స్పందించింది. ఆక్సాయ్ చిన్ ప్రాంతాన్ని చైనా ఆక్రమించినప్పుడు మన దేశాన్ని పాలిస్తున్నది ఎవరని బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ నిలదీశారు. చైనా అధికారుల నుంచి రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు విరాళాలు అందుకున్నారా లేదా చెప్పాలని డిమాండ్ చేశారు. మన దేశానికి చెందిన అంగుళం భూమి కూడా ఆక్రమణకు గురికాలేదన్నారు.



## వక్ఫ్ బోర్డుపై తెలంగాణ

# హైకోర్టు సీరియస్.

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్):** దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డుపై చర్చ జరుగుతున్న వేళ దాని తీరుపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. దివ్య ఖురాన్ స్ఫూర్తిని వక్ఫ్ బోర్డు విస్మరించిందని జస్టిస్ నగేశ్ భీమపాక ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వక్ఫ్ బోర్డు అమలు చేయకపోవడంపై సీరియస్ అయ్యారు. పేదల పక్షాన వక్ఫ్ బోర్డు పనిచేయట్లేదని జస్టిస్




## భారత్‌ది వికాసవాదమే విస్తరణ వాదం కాదు

### ఈశాన్య రాష్ట్రాలకు థాయ్‌తో మరింత సహకారం .. థాయ్‌లాండ్ పర్యటనలో ప్రధాని మోదీ



## వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసిన సీఎం !





**హైదరాబాద్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్):** అకాల వర్షాల వల్ల హైదరాబాద్ నగరంలో ఉత్పన్నమైన పరిస్థితులను ఎదుర్కొనడానికి అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఈదురుగాలుల కారణంగా తలెత్తిన పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణ సహాయక చర్యల కోసం అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

నగరంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రదేశాల్లో వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, విద్యుత్ అంతరాయాలు

# మా ఆదేశాలు పాటించకపోతే.. సీఎస్ జైలుకే!

(జ్యుడీషియల్)ను ఆదేశించింది. అయితే, కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగుతోందని సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో, హైకోర్టు విచారణపై తాము ఎలాంటి స్టే ఇవ్వడం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం.. నివేదిక వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచిద్దామంటూ బదులిచ్చింది. గడువులోపు నివేదిక అందడంతో గురువారం మధ్యాహ్నం విచారణ చేపట్టింది.

తెలంగాణ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది గౌరవ్ అగర్వాల్ వాదనలు వినిపించారు. "కంచ గచ్చిబౌలిలో పనులు జరుగుతున్న ప్రాంతం అటవీ శాఖ పరిధిలో లేదు. 30 ఏళ్లుగా ఆ భూమి వివాదంలోనే ఉంది. పిటిషనర్లు గూగుల్ చిత్రాల ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. అది పారిశ్రామిక ప్రాంతం" అని నివేదించారు. ఆయన వాదనలతో విభేదించిన ధర్మాసనం.. అది అటవీ ప్రాంతమా? కాదా? అన్నది కాదని, అక్కడ చెట్ల నరికివేతకు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది. "హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో తీవ్ర ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది. రిజిస్ట్రార్ నివేదిక, చిత్రాల ప్రాథమిక పరిశీలన తర్వాత అక్కడ అడవి జంతువులు నివసించేందుకు అనువుగా ఉన్నట్టు అర్థమవుతోంది. అయినా.. అటవీ భూములను గుర్తించడానికి చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేయని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు బాధ్యత వహించాల్సి ఉంటుందని న్యాయస్థానం మార్చి 4వ తేదీనే తన ఉత్తర్వుల్లో పేర్కొంది. అందుకనుగుణంగా

తెలంగాణలోనూ అటవీ భూమి కోసం మార్చి 15న కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది. అక్కడింకా అటవీ భూములను గుర్తించే చట్టబద్ధమైన కసరత్తు ప్రారంభం కాకుండానే చెట్లను నరికివేయడంలో ఆంతర్యమేమిటి?" అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. రెండు, మూడు రోజుల్లోనే వందెకరాల్లో చెట్ల నరికివేత ఎంతో తీవ్రమైన అంశమని వ్యాఖ్యానించారు. ఎవరు ఎంతటి స్థాయిలో ఉన్నా.. చట్టానికి అతీతులు కాదని వ్యాఖ్యానించారు. సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఆ మేరకు పిటిషన్ తయారు చేయాలని అమికస్ క్యూరీకి నిర్దేశించింది. మహారాష్ట్రలో చెట్ల నరికివేతపై దాఖలైన పిటిషన్‌పై ఇప్పటికీ విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పెద్దఎత్తున నిరసన తెలుపుతున్నారని విద్యార్థుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది గోపాల్ శంకర నారాయణ్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ నేపథ్యంలోనే, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కంచ గచ్చిబౌలిలో ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకూడదని ధర్మాసనం ఆదేశించింది. "కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని సీఎస్ సందర్శించాలి. ఈనెల 16లోపు అఫిడవిట్ దాఖలు చేయాలి. అమికస్ క్యూరీ లేవనెత్తిన ఐదు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. అటవీ భూమిగా భావిస్తున్న కంచ గచ్చిబౌలిలో చెట్లను తొలగించి అభివృద్ధి కార్యకలాపాలు అంత హడావుడిగా చేపట్టాల్సిన అవసరమేంటి?, దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ మదింపు ధ్రువీకరణ నివేదిక తీసుకుందా?, చెట్ల నరికివేత కోసం అటవీ అధికారుల నుంచి అవసరమైన అనుమతులు పొందారా? స్థానిక చట్టాలను అమలు చేశారా!? మార్చి 15న అటవీ భూమి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో అటవీ, పర్యావరణ వ్యవహారాల్లో నిపుణులు కాని అధికారులను నియమించాల్సిన అవసరమేంటి? వారికి అడవుల గురించి ఉన్న అనుభవమేంటి?, అక్కడ నరికిన చెట్లతో, వచ్చిన కలపను ఏం చేస్తోంది? అనే ప్రశ్నలకు సమాధానాలతో కూడిన సమగ్ర నివేదిక సమర్పించాలి" అని సీఎసకు ఆదేశాలు జారీ చేసింది.

హైకోర్టు రిజిస్ట్రార్ నివేదికలో ఆందోళన కలిగించే విషయాలున్నాయి. భారీ ఎత్తున చెట్ల నరికివేత జరిగినట్టు, భారీ యంత్రాలను ఉపయోగించినట్టు తెలుస్తోంది. ఆ విధ్వంస కాండతో అక్కడి నెమళ్లు, జింకలు వేరే ప్రాంతానికి పారిపోయినట్టు చూపించే చిత్రాలను రిజిస్ట్రార్ తన నివేదికలో పొందుపరిచారు. అక్కడ ఒక చెరువు కూడా ఉన్నట్టుంది

# భారత్‌ది వికాసవాదమే విస్తరణ వాదం కాదు


బ్యాంకాక్, ఏప్రిల్ 3: భారత్ అభివృద్ధిని ఆకాంక్షించే వికాసవాదాన్ని నమ్ముతుందే తప్ప, విస్తరణవాదాన్ని కాదని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత, పారదర్శక, సమ్మిళిత, చట్టబద్ధ వ్యవస్థ ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. థాయ్‌లాండ్ పర్యటనకు వచ్చిన ఆయన గురువారం థాయ్ ప్రధాని పెటోంగ్‌టార్న్ షినవత్రతో కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆమెతో జరిపిన చర్చల్లో భారత్-థాయ్‌లాండ్‌ల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఉండాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలు-థాయ్‌లాండ్‌ల మధ్య పర్యాటకం, సాంస్కృతిక వ్యవహారాలు, విద్యా రం గాల్లో సహకారం పెంపొందింపచేసుకోవాలని నిశ్చయించినట్టు తెలిపారు. భారత్ అమలు చేస్తున్న 'లుక్ ఈస్ట్ పాలసీ', ఇండో-పసిఫిక్ విజన్‌లో థాయ్‌లాండ్‌కు ప్రత్యేక స్థానం ఉందని వివరిం చారు. ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాలని, రెండు దేశాల భద్రత సంస్థల మధ్య వ్యూహాత్మక చర్చలు జరగాలని కూడా నిర్ణయించినట్టు ప్రధాని మోదీ వెల్లడించారు. తన పర్యటనను పురస్కరించుకొని థాయ్‌లాండ్ ప్రభుత్వం 18వ శతాబ్దంనాటి రామాయణ కుడ్య చిత్రాన్ని పోస్టల్ స్టాంప్‌గా విడుదల చేయడంపై మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని షినవత్ర బహూకరించిన త్రిపిటక 'స్వర గ్రంథాన్ని' స్వీకరించారు. మోదీ రాకను పురస్కరించుకొని థాయ్ రామాయణం 'రామకెయిన్'ను మనోహరంగా ప్రదర్శించారు. 6వ బిమ్‌స్టెక్- 'బంగాళాఖాత బహుళరంగ సాంకేతిక ఆర్థిక సహకార ఉపక్రమణం' (బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్) సదస్సులో పాల్గొనేందుకు ఆయ న ఇక్కడికి వచ్చారు. ఈ కూటమిలో భారత్‌తో పాటు థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, మయన్మార్, భూటాన్‌లకు సభ్యత్వం ఉంది. సముద్రయానంపై ఒప్పందం చేసుకునేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేశారు. సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో ప్రధాని మోదీ, బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ పక్కపక్కనే కూర్చోవడం గమనార్హం. కాగా, ఇటీవల సంభవించిన భూకంపంలో మరణించిన వారికి ప్రధాని మోదీ సంతాపం తెలిపారు.

# నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించింది

**నిర్వాసితుల పునరావాసానికి సమగ్ర ప్రణాళిక ఆచరిస్తున్నారా..?**
**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**
**సమాధానమిచ్చిన కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్. పాటిల్**

**ఖమ్మం ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించిందో తెలపాల్సిందిగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. నిర్వాసితుల పునరావసం కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించి.. ఆచరిస్తున్నారా అని అడిగారు. దీనికి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్.పాటిల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. కేంద్ర జల శక్తి మంత్రి.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపిన వివరాలు ఇలా భారత ప్రభుత్వం 1980లో జాతీయ దృక్పథ ప్రణాళిక (ఎన్ పీపీ)ని రూపొందించి, నదులను అనుసంధానం చేసే (ఐఎల్ ఆర్) పనిని నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్ డబ్ల్యూడీ ఏ) కి అప్పగించింది. 30 ఐఎల్‌ఆర్ ప్రాజెక్టులు, పెనిన్సులర్ కాంపోనెంట్ కింద 16 లింక్ ప్రాజెక్ట్‌లు మరియు హిమాలయన్ కాంపోనెంట్ కింద 14 గుర్తించబడ్డాయి. జాతీయ దృక్పథ ప్రణాళిక కింద ఉన్న 30 ఐఎల్ ఆర్ ప్రాజెక్ట్‌లలో, 11 లింక్ ప్రాజెక్ట్‌ల యొక్క వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు, 26 లింక్ ప్రాజెక్ట్‌ల సాధ్యాసాధ్యాల, మొత్తం 30 లింక్ ప్రాజెక్ట్‌ల ప్రీ-ఫీజిబిలిటీ నివేదికలు పూర్తయ్యాయి. ఐదు ప్రాజెక్ట్‌లు ప్రాధాన్యత లింక్ ప్రాజెక్ట్‌లుగా గుర్తించబడ్డాయి. అవి..కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్, గోదావరి-కావేరి లింక్ ప్రాజెక్ట్ (3 లింక్‌లను కలిగి ఉంటుంది) మరియు సవరించిన పర్బతి-కలిసింద్-చంబల్ (మార్పు చేయబడిన పీకేసీ) లింక్ ప్రాజెక్ట్. కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్ మొదటి ఐఎల్ ఆర్ ప్రాజెక్ట్, దీని అమలు ప్రారంభమైంది. ఇక.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి గోదావరి (ఇచ్చంపల్లి) - కృష్ణా (నాగార్జున సాగర్) లింక్, ప్రత్యామ్నాయ గోదావరి (ఇచ్చంపల్లి)-బీ. కృష్ణా



(నాగార్జున సాగర్) లింక్.. ప్రాజెక్ట్ నివేదికలు పూర్తయినట్లు తెలిపారు. ప్రాజెక్ట్ ప్రభావిత ప్రజల స్థానభ్రంశం మరియు వారి పునరావాస సమస్యలను వివరణాత్మక అధ్యయనంతో వేగవంతంగా పరిష్కరిస్తున్నాం. భూ సేకరణ, భూ పరిహారం చట్టం అమలు చేస్తూ..కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పర్యవేక్షిస్తూ.. నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# బొగ్గు ఉత్పత్తిలో కొత్తగూడెం ఏరియా సరికొత్త రికార్డు

## కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఉత్పత్తి లక్ష్యాలను గురువారం కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా గత ఆర్థిక సంవత్సరానికి (2024-25) గాను కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 143.50 లక్షల టన్నులు (వీకేఓసి కు నిర్దేశించిన లక్ష్యాన్ని మినహాయింపు చేసి) గాను 144.18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని 100.5% తో సాధించడం జరిగిందని, ఈ ఉత్పత్తి సాధనలో ప్రధాన పాత్ర పోషించిన జేవిఆర్ ఓసి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులకు గాను 114.58 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించి సింగరేణి సంస్థకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఇలాగే రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తూ సింగరేణి అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

కొత్తగూడెం ఏరియా నుండి ఉత్పత్తి అయిన బొగ్గును రోడ్డు ద్వారా 17.23 లక్షల టన్నులు మరియు రైల్ ద్వారా 145.16 లక్షల టన్నులు మొత్తంగా 162.39 లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిగిందని, అదే విధంగా రానున్న ఆర్థిక సంవత్సరమునకు (2025-26) గాను పద్మావతి ఖని మైన్ కు 2.5 లక్షల టన్నులు, జే.వి.ఆర్. ఓసి ప్రాజెక్ట్ కు 116.00 లక్షల టన్నులు, కిష్టారం ఓసిమ ప్రాజెక్ట్ కు 28.00 లక్షల టన్నులు అలాగే నూతనంగా అనుమతులు పొందిన వికేఓసికి 10.00 లక్షల టన్నులు గా నిర్ణయించి మొత్తంగా కొత్తగూడెం ఏరియా కు 156.50 లక్షల టన్నులను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని విలేకరుల సమావేశం ద్వారా కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు తెలియజేశారు. నూతనంగా అనుమతులు పొందిన వికేఓసి ప్రాజెక్ట్ నుండి బొగ్గు ఉత్పత్తి రానున్న మూడు నెలలలో ప్రారంభించేలా సంబంధిత అధికారులతో ప్రయత్నాలు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. గత ఆర్థిక సంవత్సరం(2024-25)నకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో భాగస్వాములైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు అలాగే ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేసిన జెవిఆర్ సి.హెచ్.పి మరియు ఆర్.సి.హెచ్.పి వారికి మరియు సహకరించిన యూనియన్ ప్రతినిధులకు, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలందరికీ చేరవేస్తు పరోక్షంగా సహకరిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మరి ముఖ్యంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా యందు గత ఆర్థిక సంవత్సరం(2023-24) తో పోల్చిచూసినట్లైతే

గత ఆర్థిక సంవత్సరంలో 138.00 లక్షల టన్నులను సాధిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో 144.38 లక్షల టన్నులను అనగా 6.18 లక్షల టన్నులు అధికంగా (4.5% శాతం వృద్ధిరేటు) తో ఉత్పత్తి సాధించామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 152.85 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 162.39 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి అనగా 9.54 లక్షల టన్నులు అదికంగా (6.2% శాతం వృద్ధిరేటు) తో బొగ్గు రవాణా సాధించామన్నారు. ఈ బొగ్గు రవాణా లో రైలు మార్గం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో 123.87 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 145.16 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసి అనగా 21.29 లక్షల టన్నులు అదికంగా (6.2% శాతం వృద్ధిరేటు)తో బొగ్గు రవాణా సాధించామన్నారు. ఈ బొగ్గు రవాణాలో రైలు మార్గం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో జేవిఆర్ సిహెచ్‌పి నుండి 2546 రేకుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2674 రేకుల బొగ్గు రవాణా చేసి అనగా 128 రేకులు అదికంగా బొగ్గు రవాణా చేసి (5.0% శాతం వృద్ధిరేటు) తో బొగ్గు రవాణా సాధించామన్నారు. ఈ బొగ్గు రవాణాలో రైలు మార్గం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో ఆర్.సి.హెచ్.పి నుండి 570 రేకుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 947 రేకుల బొగ్గు రవాణా చేసి అనగా 377 రేకులు అధికంగా సాధించి (66% శాతం వృద్ధిరేటు) తో బొగ్గు రవాణా సాధించామన్నారు. మొత్తంగా గత ఆర్థిక సంవత్సరంలో 3116 రేకుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3621 రేకుల బొగ్గు రవాణా చేసి అనగా 505 రేకులు అదికంగా సాధించి (16.2% శాతం వృద్ధిరేటు) తో అత్యధికంగా బొగ్గు రవాణా సాధించామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రొడక్షన్ డే సందర్భంగా 2024 మార్చి 30వ తేదీన 15 రేకుల చేసి 69,719 టన్నుల బొగ్గు రవాణా చేయగా ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రొడక్షన్ డే సందర్భంగా 2025 మార్చి 28 తేదీన 17 రేకులు చేసి 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే కొత్తగూడెం ఏరియా అత్యధిక రేకుల బొగ్గు రవాణా చేశామన్నారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియా బొగ్గు ఉత్పత్తిలో నెలకొల్పిన సరికొత్త రికార్డులను ఏరియా జీఎం ప్రస్తావించారు.

కొత్తగూడెం ఏరియా లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుండి ఈ ఆర్థిక సంవత్సరంలోనే 114.18 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసిందని, జేవిఆర్ ఓసీ-2 ఈ ఆర్థిక సంవత్సరంలో 114.58లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసిందని, కిష్టారం ఓసీ ఈ ఆర్థిక సంవత్సరంలో 28.00లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసిందన్నారు. కొత్తగూడెం ఏరియా లో ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా ప్రారంభమైనప్పటి నుండి ఈ ఆర్థిక సంవత్సరంలోనే 162.39 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసిందని, రైలు మార్గం ద్వారా కొత్తగూడెం ఏరియా ఈ ఆర్థిక సంవత్సరంలోనే 145.16 లక్షల టన్నులు బొగ్గు రవాణా చేసిందని, ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఒక్క రోజుకు గాను అత్యధిక బొగ్గు రవాణా 80,931 టన్నులు బొగ్గు రవాణా చేసిందని కొనియాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఒక్క రోజుకు గాను అత్యధిక బొగ్గు రవాణా 17 రేకుల బొగ్గు రవాణా చేసిందని, ఈ ఆర్థిక సంవత్సరంలోనే మార్చి నెల గాను అత్యధికంగా 249 (జేవిఆర్ సిహెచ్ పి నుండి) రేకులు బొగ్గు రవాణా చేయడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలోనే రైలు మార్గం ద్వారా అత్యధిక రేకులు 3621(జేవిఆర్ సిహెచ్ పి నుండి 2674 మరియు ఆర్.సి.హెచ్.పి నుండి 947) రవాణా చేయడం జరిగిందన్నారు.

అలాగే ఇప్పటి వరకు 638 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగిందని, 67 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగిందని, 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీని కొత్తగూడెం ఏరియా 347 దరఖాస్తులకు గాను 299 మంది 2024-25 సంవత్సరమునకు గాను చెల్లింపు చెల్లించడం జరిగిందని ఇంకా 16 మందికి సరైన పత్రాలు సమర్పించినచో చెల్లింపు చేయడం జరుగుతుందని తెలియజేశారు. పదవి విరమణ/బోర్డు మెడికల్/మరణించిన ఉద్యోగులకు గ్రాట్యుటీ 136 మందికి చెల్లించడం జరిగిందని మిగిలిన 111 ఉద్యోగులకు, వారి యొక్క వారసులకు డెపెండెంట్ ఎంప్లాయ్మెంట్ ప్రాసెస్ లో ఉన్నందువలన లేదా క్వార్టర్ కాళీ చేయకపోవడం వలన గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేయలేక పోయామని క్వార్టర్ కాళీ చేసిన వెంటనే గ్రాట్యుటీ అమౌంట్ ను పేమెంట్ చేస్తామన్నారు. అలాగే సిఎంపిఎఫ్ అమౌంట్ అందరికీ (265) చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎం. షాలేం రాజుతో ఇంఛార్జి ఎస్ఓ టు ఎం. రమేష్, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఅఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజ్జిఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహన్, ఏరియా వర్క్ షాప్ డిజిఎం (ఈ అండ్ ఎం) టి. శ్రీకాంత్, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఎస్.ఈ. (ఐఈ) కే. రాధా నాగభూషణం, మేనేజ్మెంట్ ట్రైనీ (ఐఈ) వి. మణి సింగరేణి సేవ సమితి కో-ఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డుపై తెలంగాణ

# హైకోర్టు సీరియస్.

నగేశ్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పవిత్ర ఖురాన్‌లోని పేరాలను జస్టిస్ నగేశ్ భీమపాక ఉటంకించారు. పాదరక్షలు విడిచి ఖురాన్‌లోని అంశాలు చదివి వినిపించారు. అలాగే పిటిషనర్లు సైతం ఖురాన్ స్ఫూర్తిని మరిచిపోయారని వ్యాఖ్యానించారు.

వక్ఫ్‌బోర్డుపై హైకోర్టులో గతేడాది పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. ముఖ్యంగా ఇబాదత్‌ఖానాను స్వాధీనం చేసుకోవాలని పిటిషినర్ కోర్టును ఆశ్రయించారు. అయితే ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. గతేడాది మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇబాదత్ ఖానాను స్వాధీనం చేసుకోవాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఇబాదత్ ఖానా నిర్వహణకు కమిటీ వేయాలని సూచించింది. ఈ నిర్వహణ కమిటీలో ఈక్వల్ మెంబర్స్‌కు చోటు కల్పించాలని ఆదేశించింది.

అయితే హైకోర్టు ఇచ్చిన తీర్పును వక్ఫ్ బోర్డు పెడచెవిన పెట్టింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించింది. దీనిపై పిటిషనర్ మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన జస్టిస్ నగేశ్ భీమపాక ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసింది. వక్ఫ్ బోర్డు తీరుపై మండిపడింది.

# 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి ఎకో పార్క్!

ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ, విద్యార్థి సంఘాల ప్రతినిధులు సహా భాగస్వాములందరితోనూ సంప్రదింపులు జరపనుంది.కమిటీని నియమించనున్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. అయితే, హెచ్‌సీయూ భూములు హైదరాబాద్‌కు అతి పెద్ద 'లంగ్ స్పేస్'గా ఉన్నాయని పర్యావరణవేత్తలు సహా పలువురు ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిని అలాగే ఉంచాలనీ వారు సూచించారు. ఈ నేపథ్యంలోనే, దానిని లంగ్ స్పేస్‌గా కొనసాగించడానికి అక్కడి 2000 ఎకరాల్లోనూ ఎకో పార్కును ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇందుకు సింగపూర్‌లోని నైట్ సఫారీ, న్యూయార్క్‌లోని సెంట్రల్ పార్కు తరహాలో ప్రపంచంలో ఉన్న పర్యాటక ఆకర్షణలపై అధ్యయనం చేయించాలని భావిస్తోంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అంగీకరిస్తే.. ప్రభుత్వ భూమి 400 ఎకరాల్లోనే కాకుండా వర్సిటీకి చెందిన 1600 ఎకరాలనూ కలిపి 2000 ఎకరాల్లో ప్రపంచస్థాయి హైదరాబాద్‌కే తలమానికంగా తీర్చిదిద్దాలని భావిస్తోంది. హెచ్‌సీయూకు ఫోర్త్ సిటీలో స్థలాన్ని ఇవ్వడమే కాకుండా భవనాలు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించాలని భావిస్తోంది. ఈ అంశాలన్నిటిపై భాగస్వాములతో మంత్రుల కమిటీ సంప్రదింపులు జరపనున్నట్లు తెలుస్తోంది.

# సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలు మార్ఫింగ్

## ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (అక్షరం న్యూస్):**


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి ఫేస్‌బుక్‌లో ప్రచారం చేస్తున్న వారిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. తెలంగాణ మత్స్యశాఖ కొ-ఆపరేటీవ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఎస్‌బీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి ఫేస్‌బుక్‌లో పోస్టు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సాయి కుమార్ పోలీసులను కోరారు.

# వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసిన సీఎం !

లేకుండా జీహెచ్‌ఎంసీ, పోలీసు, హైడ్రా విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి సరఫరాను పునరుద్ధరించాలని చెప్పారు. జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అన్నారు. పోలీసులు క్షేత్రస్థాయిలో ఉండి ట్రాఫిక్ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరించాలని చెప్పారు.పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగం, ఇతర అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## మేడ్చల్ కలెక్టరేట్ కు బాంబు బెదిరింపు




మేడ్చల్, ఏప్రిల్ 3 : మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కు ఇవాళ బాంబు బెదిరింపు వచ్చింది. జిల్లా కలెక్టర్ గౌతం మెయిల్ కు ఈ మెయిల్ వచ్చినట్టు తెలిసింది. కలెక్టరేట్ ను మధ్యాహ్నం 3:30 గంటలకు కలెక్టరేట్ ను బాంబులు పెట్టి లేపేయడంతో పాటు కలెక్టర్ ను కూడా చంపేస్తామని మెయిల్ లో మెన్షన్ చేసినట్టు సమాచారం.ఈ విషయం బయటికి పొక్కడంతో కలెక్టరేట్ సిబ్బంది ఉలిక్కి పడ్డారు. గుంపులు గుంపులుగా చేరి చర్చించుకోవడం విశేషం. విషయం తెలుసుకున్న పోలీసులు కూడా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ను కలిసివెళ్లారు. దీనిపైన జిల్లా కలెక్టర్ గౌతం కలెక్టరేట్ లో ఎమర్జెన్సీ మీటింగ్ పెట్టి చర్చించారు. కాగా, ఈ బెదిరింపు కరీంనగర్ జిల్లా నుంచి లక్ష్మణ్ రావు అనే వ్యక్తి నుంచి (70) వచ్చినట్టు అధికార వర్గాల సమాచారం. ఇతను మాజీ మావోయిస్టు అయినట్టు మెయిల్ లో వచ్చిన సమాచారం బట్టి తెలుస్తోంది. అంతేకాకుండా, మెయిల్ చివరన ముస్లిం నినాదం కూడా పెట్టినట్టు అధికార వర్గాల నుంచి తెలిసిన సమాచారం.

## దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు .

**కొడిమ్యాల ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కొల్లాపురం రమేష్ ఆధ్వర్యంలో గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ వెట్టి చాకిరి విముక్తి కోసం, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తెలంగాణ కోసం పోరాడి రజాకర్ల తూటాలకు తొలి అమరవీరుడైన దొడ్డి కొమురయ్య ఆశయాలను తెలంగాణ ప్రజలు కొనసాగించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రాజయ్య, గుండు రమేష్,లింగాలఅజయ్, గుండు మహేష్, పెంట రామయ్య, కొత్తూరి ఆనందం, చిన్న రాములు, సురుగు శంకర్, గుండు లచ్చయ్య, లింగంపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించి ఓటేశారు అభివృద్ధి చేసి చూపిస్తా

## ఎమ్మెల్యే విజయరమణారావు

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 03(అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామంలో49.50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీర్వదించి ఓటేశారని అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారుఓదెల మండల కేంద్రంలో ఎస్సీ సబ్ ప్లాన్, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, ఎస్.డి.ఎఫ్ మరియు పలు గ్రాంట్ల ద్వారా నూతన సీసీ రోడ్ల నిర్మాణం మరియు స్పెషల్ రిపైర్స్ మోడల్ స్కూల్ కిచెన్ షెడ్స్ మరియు హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం మొత్తం 49.50 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓదెల మండల ప్రజలు ఆశీర్వదించి ఓటేశారు అభివృద్ధి చేసి చూపిస్తానని అదేవిధంగా ఎక్కడైతే సమస్య ఉంటదో అక్కడ ఆ సమస్యను పరిష్కరించడం కోసం నా దృష్టికి తీసుకురావాలని తప్పకుండా దాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అదేవిధంగా గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ దయమని కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాలు ఆదర్శ గ్రామాల వైపు వెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ చైర్మన్, ఆళ్ల సుమన్ రెడ్డి డైరెక్టర్లు, ఒంగోలు శ్రీనివాస్ చింతం కుమారస్వామి పిట్టల రవికుమార్ ఆకుల మహేందర్ చీకట్ల మొండయ్య బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ మండల యూత్ అధ్యక్షులు సిరిసేటి రాహుల్ గౌడ్ బైరి రవి గౌడ్ గోపి నారాయణరెడ్డి రెడ్డి రజనీకాంత్ పడాల రాజు అంబాల కొమురయ్య నాగపురి రవి గౌడ్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ ఇరవేనా



శంకర్ చొప్పరి రాజన్న అంకం రమేష్ తో పాటు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య

### దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

### 98వ జయంతి సందర్భంగా ముస్తాబాద్ లో విగ్రహ ఆవిష్కరణ







**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -03(అక్షరం న్యూస్ )**

దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రం లో గొల్ల కుర్మ యాదవ సంఘం అధ్యక్షులు రాగం నాగ రాజు ఆధ్వర్యంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు డోలు వాయిద్యాలతో ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని ప్రశంసించారు.భూమి కోసం, భుక్తి కోసం.. బానిస బంధాల నుంచి విముక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్యఅని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచిన కొమురయ్య అశయాలను కొనసాగించాలన్నారు.మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగు కనకయ్య, గొల్ల సంఘం జిల్లా అధ్యక్షులు మిరియాల భాస్కర్, దొడ్డి కొమరయ్య విగ్రహ సన్నాహక చైర్మన్ జగ్గిని మల్లేశం, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనవేని చక్రధర్ రెడ్డి, మండల గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు రాగం నాగరాజు, కురుమ సంఘం మండల ఉపాధ్యక్షులు బైతి నవీన్, ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందు పట్ల అంజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు భూంపల్లి సురేందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సయ్య,. మాజీ సెస్ డైరెక్టర్ లు ఏనుగు విజయ రామారావు, కొమ్ము బాలయ్య , నాయకులు సర్వర్ పాషా, కొండం రాజిరెడ్డి, పెద్దిగారి శ్రీనివాస్, ఓరుగంటి తిరుపతి, తాడేపు రవి నరసింహారెడ్డి, చిట్నేని శ్రీనివాస్ రావు, కోడె శ్రీనివాస్ యాది మల్లేష్ గజ్జెల రాజు,తోట దర్మేందర్, గాండ్ల సుమతి, జె ల్ల వెంకటస్వామి, చాకలి రమేష్, తాడేపు ఎల్లం, ప్రశాంత్, మెంగని మనోహర్ షాదుల్ పాప, బొమ్మేన ఆంజనేయులు,,తడెపు అని ల్,అన్ని గ్రామాల గొల్ల కుర్మ నాయకులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మోడీ ఫోటోపై రగడ

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 03(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రేషన్ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో నరేంద్ర మోడీ ఫోటో లేదని బిజెపి నాయకులు రగడ చేశారు కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్న యువజన పథకం కింద రేషన్ కార్డుదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తుండగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత కార్యక్రమంలో నిర్వహించిందని ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే చిత్రపటాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి బియ్యం పంపిణీ చేసినట్లయితే ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటం లేకపోవడంతో బిజెపి మండల అధ్యక్షుడు కారంగుల శ్రీనివాస్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు రేషన్ దుకాణం వద్ద ప్రధాని మోడీ ఫోటో పెట్టకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు పథకం కేంద్ర ప్రభుత్వాన్ని అయినప్పుడు మోడీ చిత్రపటం ఎందుకు లేదని ఎమ్మెల్యేలు ప్రశ్నించారు ఈ నేపథ్యంలో విజయరామరావు బదిలీస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2700 కోట్ల అదనంగా ఖర్చుపెట్టి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నమని తెలిపారు సన్నబియ్యానికి కి కేంద్రానికి సంబంధం లేదని నచ్చజె చెప్పారు ప్రధాని మోడీపై తనకు అభిమానం ఉన్నప్పటికీ తెలంగాణకు కేంద్రం నిధులు విషయంలో వివక్షత చూపుతుందని ఎమ్మెల్యే ఆరోపించారు రాష్ట్రానికి చెందిన బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు ఈ విషయంలో ప్రశ్నించాలని బిజెపి నాయకులకు ఇతబోధ చేశారు తెలంగాణకు కేంద్ర ఇచ్చింది సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీజేపీ నాయకులు సూచించారు ప్రతి రేషన్ షాపు ఫ్లెక్సీ పై నరేంద్ర మోడీ ఫోటో ఉండేలా చూస్తానని బదిలించారు



# బీజేవైఎం నాయకుడు దాత రాకేష్ బోధకుంటి హరీష్ ముందస్తు అరెస్ట్

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 03(అక్షరం న్యూస్)**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అడవి భూములను ఆస్తులను తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గవర్నమెంట్ అక్రమంగా కొల్లాగొడుతూన్న నేపథ్యంలో యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్నటువంటి పోరాటానికి మద్దత్తు తెలుపడానికి వెళ్తున్న ఓదెల బీజేవైఎం నాయకులను పోత్కపల్లి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ ఈయొక్క అక్రమ అరెస్ట్ లతో మాయొక్క పోరాటం ఆగదు యూనివర్సిటీ భూములను రియల్ ఎస్టేట్ చేసి వాటిని నాశనం చేసి కమిషన్ ల పేరుతో సొమ్ము చేసుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ గవర్నమెంట్ కి రానున్న రోజుల్లో విద్యార్థులే తగిన గుణపాఠం చెప్తారు అభివృద్ధి పేరుతో అడవులను నరికి వేసి ఎన్నో జీవరసులను అంతం చేస్తున్నారు హైదరాబాద్ కి ల%శీ%గ్స్ లాంటి అడవులను నరికివేయడం దారుణం అన్నారు ఈయొక్క భూములను కాపాడి భవిష్యత్తు తరాలకు అదించాల్సిన గవర్నమెంట్ ఈ విధంగా నిర్వీర్యం చేయడం మంచిది కాదు అనీ తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు మా పోరాటం ఆగదని బీజేవైఎం నాయకులు రేవంత్ రెడ్డి గవర్నమెంట్ ని హెచ్చరించారు కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పాటైనా 15 నెలల లో గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయాలలో ఒక్కటంటే ఒక్కటి కూడా తెలంగాణ ప్రజలను మెప్పించె విధంగా లేవని వారు అన్నారు



# కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 98 జయంతి వేడుకలు



**చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన విప్లవ వీరుడు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దోడ్డి కొమరయ్య 98 జయంతి వేడుకలు చొప్పదండి పట్టణంలోని కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగాయి.కురుమ యువజన సంఘం అధ్యక్షులు జిట్ట కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ యువత దొడ్డి కొమురయ్య అడుగుజాడల్లో, వారి ఆశయాలు నెరవేర్చాలని కోరినారు.అలాగే ఈ వేదిక ద్వారా దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పుస్తకాల్లో లిఖించి భావితరాలకు తెలియజేసే అవసరం ఎంతైనా ఉందని, అలాగే హైదరాబాదులోని ట్యాంక్ బాండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు.ఈ కార్యక్రమంలో రాజన్నల రాజు నీట్టు మునేష్, గుంటి రాజశేఖర్, గుంటి బీరయ్య, కచ్చు మల్లయ్య, బండారి అనిల్, జిట్ట నాగార్జున బండారి సతీష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూమిలో ఫామ్ పాండ్ నిర్మాణం

**రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది**

**మండల కార్యాలయాల్లో రాజీవ్ వికాసం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి**

**సంపదను పెంచే పరిశ్రమలను స్థాపించాలి**

**ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు త్వరితగతిన చేపట్టాలి**

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

వ్యవసాయ భూములలో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఉపాధి హామీ పనులు, జల్ సంచెయ్ జెన్ భాగీదారి, నర్సరీలలో మొక్కల పెంపకం, త్రాగునీటి పైపుల మరమ్మత్తు పనులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, అంగన్వాడీలలో విద్యుదీకరణ తదితర అంశాలపై గురువారం ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ లక్ష్యాలను సాధించినందుకు అధికారులను అభినందించారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఉపాధి హామీ పథకం లక్ష్యాలను త్వరితగతిన పూర్తయ్యాలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో అన్ని వ్యవసాయ భూముల్లో ఫాం పాండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 52 వేల బోర్లు వ్యవసాయ భూముల్లో ఉన్నాయని, కనీసం 50 వేల ఫామ్ పౌండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. బోర్ ఉన్న ప్రతి వ్యవసాయ భూమిలో కచ్చితంగా ఫాం పౌండ్ ఉండాలన్నారు. ఫాం పాండు నిర్మాణం ద్వారా చేపల పెంపకం, అజోల్ల పెంపకం వంటి వాటిని సాగు చేయడం ద్వారా రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. మన జిల్లాలో చేపడుతున్న ఫాం పౌండ్ త్రవ్వకాలు, మునగ సాగు వంటి వాటిని ఆదర్శంగా ఇతర జిల్లాలు తీసుకుని ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం కూలీల అందరికీ జీవనజ్యోతి మరియు జీవన సురక్ష పథకం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరికి ఆ పథకాల యొక్క ప్రయోజనాలు వివరించాలని అధికారులను ఆదేశించారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందువలన ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులు వద్ద త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. జల్ సంచెయ్ , జెన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ స్థలాలో ఎన్ని ఇంకుడు గుంతలు త్రవ్వడానికి అవకాశం ఉందో సోమవారం లోగా నివేదికలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో కలిసి ఉద్దేశించిన పరిమాణంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు సమన్వయంతో చేపట్టాలన్నారు. జిల్లాలో త్రవ్విన ఇంకుడు గుంతల చుట్టూ గోరింటాకు మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ వివరాలను గ్రామ మండల మరియు జిల్లా స్థాయిలో నివేదికల సమర్పించాలని ఆదేశించారు. ఇంకుడు గుంతలు నిర్మాణాల్లో జిల్లాలోని యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడతారు వారిని ఆగస్టు 15 న 5 గురికి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుంది అని తెలిపారు. నిర్మాణం చేపట్టిన ప్రతి ఇంకుడు గుంత వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అవార్డు రావాలని అందులో మన జిల్లా అగ్రస్థానంలో నిలవడమే ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ తెలిపారు. మే 31 వ తేదీ నాటికి అన్ని వివరాలను ఆన్ లైన్ లో పొందుపరచాలని ఆయన తెలిపారు. స్వచ్ఛభారత్ లో భాగంగా మంజూరైనటువంటి మరుగుదొడ్ల నిర్మాణం వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని నర్సరీలో ఖాళీగా ఉన్న బ్యాగులలో మందారం, మునగ మొక్కలను పెంపకం చేపట్టాలన్నారు. మునగ సాగులో మన జిల్లా తమిళనాడును మించాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పైప్ లైన్ల మరమ్మత్తుల వివరాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని, పనులు పూర్తి చేయడంలో నాణ్యత పాటించాలని, ఇంకా ఎక్కడైనా త్రాగునీటికి అవసరమైన పైప్ లైన్ ల వివరాలను అందించాలన్నారు. సోమవారంలోగా అందించాలన్నారు.ఏప్రిల్ నెల ఆఖరి లోపు అన్ని పనులను పూర్తి చేయాలని, మారుమూల ప్రాంతాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

జనవరి 26న మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులను త్వరిత చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి జాబితా తయారు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ఉపయోగించుకొని సంపద పెరిగే విధంగా పరిశ్రమలు స్థాపించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని, దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని, పథకం కోసం దరఖాస్తు కు వచ్చిన వారి వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించి దరఖాస్తులను పూర్తి చేయడానికి ఒక అధికారిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 14 వరకు గడువు ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, అన్ని అంగన్వాడి కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా పనులను చేపట్టాలన్నారు. చేపట్టిన పనుల వివరాలను ఫోటోలు మరియు నివేదికలు సమర్పించాలని రెండు వారాల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుదీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో భాగంగా ప్రతి మండలంలో ఒకచోట స్థానిక శాసనసభ్యులచే సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెన్షన్ దారుడు ఎవరైనా చనిపోతే వారి వివరాలను ఆన్ లైన్ లో పొందుపరుస్తూ వెంటనే పెన్షన్ దారుని భార్య కు పెన్షన్ మంజూరు అయ్యే విధంగా వితంతు పెన్షన్ లేదా 57 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్ మంజూరయ్యే విధంగా ఆన్ లైన్ లో అప్ డేట్ చేయడం ద్వారా వెంటనే భార్యకు పెన్షన్ మంజూరు అవుతుందని కాబట్టి ఎంపీడీవోలు అప్డేషన్ కచ్చితంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, మిషన్ భగీరథ ఈఈ లు నలిని, తిరుమలేష్, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారా లీగల్ వాలంటీర్లతో సమీక్షా సమావేశం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**




పారాలీగల్ వాలంటీర్లతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. మార్చి నెలకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్స్ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పిల్లల ఆశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలను మరియు మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అమ్మాయి పుడితే పండగ చేసుకోవాలి





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా అవకాశాలు కల్పించాలి**

**కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

**జిల్లాలో మరో 20 చోట్ల ఆడపిల్లలు పుట్టిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు**

**ఖమ్మం ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

అమ్మాయి పుడితే ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలనీ, అదృష్టం ఉన్న వాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ గత బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలోని ఉండేటి అమృత సుధాకర్ దంపతులకు 18 ఫిబ్రవరి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి గురువారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. అనంతరం కొత్త లింగాల అంగన్ వాడి కేంద్రంలో దాతలు డా. జానకిరామయ్య సరోజిని మనమడు అభి ఏర్పాటు చేసిన పవర్ ఇన్వెటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. భవిత కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కల్లూరులోని చంద్రుపట్ల, మందలపాడు, తల్లాడ, కామేపల్లి మండలం గుంప్రేల గూడెం, కొత్త లింగాల, ఏన్కూరు, ఖమ్మం రూరల్ మండలంలో బారుగూడెం, కొణిజర్ల, గాంధీ నగర్ కాలనీ, కొత్తూరు, కామమార్బన్ మండలం ఇండస్ట్రీయల్ ఏరియా, చిమ్మపూడి, మధిర మండలంలో దెందుకూరు, మోటమర్రి, కేజీ సిరిపురం, మామునూరు, సత్తుపల్లి మండలం జవహర్ నగర్, లింగాపాలెం-1, తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం జిల్లాచెరువు సింగారెడ్డిపాలెం-2 గ్రామాల్లో జన్మించిన ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పి. సునీత, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, మత్స్యశాఖ సహాయ సంచాలకులు జి. శివప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ఎంవి. మధుసూదన రావు, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్. విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కే. రాం గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి యన్. మాధవి, సిపిఓ ఏ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బి. కళావతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, ఐసిడిఎస్ ఏసిడిపిఓ ఉషారాణి, మెప్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. మహేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె. రవిబాబు, సీడీపీఓలు, ఏసీడీపిఓలు, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు





**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుంది**

**25 లక్షల 65 వేల మంది రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ**

**కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా మంత్రివర్యులు కూసుమంచి మండలం నాయకన్ గూడెంలోని గంగమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించామని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో 25 లక్షల 65 వేల రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన రైతు బంధు నిధులను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దేశ చరిత్రలో మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, గత వానాకాలం పంటకు దాదాపు 1700 కోట్ల రూపాయలు బోనస్ అందించామని అన్నారు. యాసంగిలో కూడా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు.

గత ప్రభుత్వాలు వరి పంటపై నియంత్రణ పెట్టాయని, ప్రజా ప్రభుత్వంలో మన రైతులు పండించిన ధాన్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతు భరోసా పెండింగ్ నిధులను త్వరలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నీటి సమస్య రాకుండా రైతుల పొలాలకు సాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. గత వానాకాలం పంట సమయంలో రికార్డు స్థాయిలో వరి పంట పండిందని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వానాకాలం, యాసంగి ధాన్యం మన రాష్ట్రంలో పండుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతన్నల దగ్గర నుంచి పంట కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అనవసర ఆందోళనకు గురి కావద్దని అన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో నాయకన్ గూడెంలోని 250 రైతుల నుంచి 12 వేలకు పైగా క్వింటాళ్ల ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. మన జిల్లాలో పండించిన సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి కొనుగోలు చేసిన తర్వాత వాటిని రైస్ మిల్లుల ద్వారా బియ్యం చేసి ప్రజలకు ఉచితంగా రేషన్ సరఫరా చేస్తున్నామని, సంవత్సరానికి సరిపడా సన్న రకం బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మన జిల్లా రైతన్నల కృషి ఫలితంగా ఇతర జిల్లాలకు కూడా సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. యాసంగి పంట ఎండిపోకుండా మంత్రి ప్రత్యేకంగా పర్యవేక్షించారని, చివరి భూములకు నీరు అందేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. గత యాసంగి కంటే అధికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందని అన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని రైతులు అనవసర వదంతులు నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని చెప్పారు. దొడ్డి కొమురయ్య 1927 లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించారని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య ప్రధాన కారణమని చెప్పారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో చూపిన స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కొరకు మహనీయుల చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరికి తెలియాలని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారి స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ ఏవో రమాదేవి మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు నేరుగా రైతుబజార్ లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు





**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**దళారులకు రైతు బజార్లో అవకాశం ఇవ్వకూడదు**

**మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం**

**44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో పున:నిర్మించిన రైతు బజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ఫ్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు. మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లాభదాయక మామిడి పంటను రైతులు సాగు చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మామిడి తోటలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ఏప్రిల్ 03 (అక్షరం న్యూస్)**

పండ్లలలో లాభదాయక మామిడి పంటను అధికంగా రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో బానోత్ లక్ష్మణ్ పండిస్తున్న కార్బోరైహిత మామిడి పంటలను పరిశీలించారు. మామిడి తోటలో లక్ష్మణ్, రైతులతో కలిసి కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఏమైనా ఉందా, మామిడి పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మామిడి సాగు విధానం పంట అధిక దిగుబడి కి తీసుకుంటున్న చర్యలు మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకున్నారు .మామిడి సాగుకు రైతులు ఆసక్తి చూపిందుకు చేపట్టాల్సిన చర్యలు వారికి ప్రభుత్వపరంగా అందించాల్సిన తోడ్పాటు వివరాలు అధికారులతో పాటు రైతును అడిగి తెలుసుకున్నారు. కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయం ద్వారా అధిక ఆదాయం పొందుతున్న వివరాలతో పాటు కష్ట నష్టాలను రైతు లక్ష్మణ్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువ రైతులు లాభదాయక పంటలపై ఆసక్తి చూపాలన్నారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రైతులు స్వదినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట డిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, ఏడీఏ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీశ్, ఉద్యాన అధికారి వేణు, శ్రావణి, ఆర్ఏ సక్రు, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, ఏఈఓ ఉషా, జగదీశ్వర్, సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శం - అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -03: అక్షరం న్యూస్**

దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య 98వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేలరాలిన తొలి రక్తపు చుక్క అని,నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, సంఘ అధ్యక్షులు మల్లేశం, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్, ఏ ఐ వర్క్ షాప్ లో పాల్గొన్న గాయత్రి విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 3 అక్షరం న్యూస్**

గత 5 రోజులుగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో నిర్వహిస్తున్న రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి బాట్ లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు ఈ రోజు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా బాట్ లైవ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ గారు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన వర్క్ షాప్ కి అద్భుతంగా స్పందించి వర్క్ షాప్ ని విజయ వంతం చేసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ, ఏ ఐ సాఫ్ట్ వేర్ పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కరస్పాం డెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు వరం.. సన్న బియ్యం పథకం



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే సన్న బియ్యం కార్యక్రమాన్ని పండుగలా...కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించారు. గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున రేషన్ షాపు కు వచ్చి ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు గుమ్మడి విజయ్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని అన్నారు.గత ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తే పేద ప్రజలు అమ్ముకునే వారని సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు పేద ప్రజల నేత అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ డైరెక్టర్ సోమచంద్రయ్య, మాజీ సర్పంచ్ నాగపురి లీలావతి తిరుపతి, మాజీ ఎంపీటీసీ నిర్మల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ స్వప్న తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ పడాల వీరన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు నగునూరి సంపత్, మ్యాదరవేణి పోషాలు, భూస పరుశరాములు, వేల్పూరి సత్యనారాయణ, కోరేపు రాజయ్య,రేషన్ డీలర్ అశోక్ రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు కడుపు నిండా తిండి పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం

**- దేశంలోనే సన్న బియ్యం పథకం చారిత్రాత్మకం**
**- పేదలు సన్న బియ్యం పథకం సద్వినియోగంచేసుకోవాలి**
**- ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వందే**
**- ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏప్రియల్ 3(అక్షరం న్యూస్)**





గంగారం మండలంలోని ములు గు నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి దానసరి అనసూయ సీత క్క ఆదేశాల మేరకు గంగారం మండలంలోని కోమట్ల గూడెం గ్రా మంలో సన్న బియ్యం కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షులు జాడి వెంక టేశ్వర్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లా డుతూ ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా అంద చేస్తుం దని వందల మందికి లబ్ధి చీకురు తుందని వేల కొత్త రేషన్ కార్డులు ప్రజా ప్రభుత్వం సలహాలు చేసిందన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈసం రామ సురేష్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ ఆస్పత్రిలో కాంట్రాక్టర్ సొంత "మెనూ"

**... మేము పెట్టిందే రోగులు తినాలి ... కాంట్రాక్టర్ దే ఇష్టా రాజ్యం..**
**.... రోగులకు అందని పౌష్టిక ఆహారం ... పట్టించుకోని ఆరోగ్య శాఖ అధికారులు**
**.... అనుభవం లేని స్వశక్తి సంఘం సభ్యురాలికి కాంట్రాక్ట్ - దొమ్మటి రాజేష్**








**పెద్దపల్లి, అక్షరం ప్రతినిధి**


అనారోగ్య కారణాలు తో పాటు ప్రసవం వేదనతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న రోగుల కోసం అమలు చేస్తున్న ఉచిత పౌష్టిక ఆహార పంపిణీ కార్యక్రమం పక్కదారి పడుతుంది. ఆరోగ్యశాఖ అధికారులు చూసీచూడనట్టు వదిలి పెట్టడంతో ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా ఓ కాంట్రాక్టర్ తన సొంత "మెనూ" అంటే తనకు నచ్చిన ఆహారం అందిస్తున్నారు. దీంతో లక్షల రూపాయలు వెచ్చించి రోగుల కోసం అమలు చేస్తున్న పౌష్టిక ఆహార పంపిణీ అనేక లోపాలతో విఫలం అవుతుందన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ముప్పై పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో అమలవుతున్న పౌష్టికాహార పంపిణీ ఇందుకు ప్రధాన నిదర్శనంగా చెప్పవచ్చు. ఇక్కడ కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తున్న స్వశక్తి సంఘం సభ్యురాలు సొంత మెనూ అమలు చేస్తుండడంతో రోగులకు నాణ్యమైన ఆహారం అందరం అందడం లేదన్న ఆరోపణలు సర్వత్ర వినవస్తున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న రోగులకు ప్రతిరోజు ఉదయం అల్పాహారంగా ఇడ్లీ సాంబార్, చెట్ని, లేదా పొంగల్ కిచిడి లేదా ఉప్మా లేదా బ్రెడ్ తో పాటు పాలు ఉడికించిన గుడ్డు ఇవ్వాల్సి ఉంటుంది.అలాగే మధ్యాహ్నం పూట రైస్ లేదా పుల్కా తో పాటు ఒక కాయ కూర, ఆకుకూర పప్పు, సాంబారు తో పాటు ఉడికించిన గుడ్డు పెరుగు లేదా మజ్జిగ ఒక అరటిపండు పెట్టాలి.సాయంత్రం డిన్నర్ లో రైస్ లేదా పుల్కా, ఒక కూర తో పాటు ఆకు కూర, సాంబారు, ఉడికించిన గుడ్డు, పెరుగు లేదా మజ్జిగ ఇవ్వాల్సి ఉంటుంది.

**ఇక్కడ కొన్నింటికే పరిమితం...**

అయితే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇక్కడి కాంట్రాక్టర్ సొంత మెనూ అమలు చేస్తుండడంతో ఆహార పంపిణీ కొన్నింటికే పరిమితం అవుతుంది. మూడు పూటలా ఉడికించిన గుడ్డు ఒక మధ్యాహ్నం పూటనే ఇస్తున్నారు. అలాగే అరటిపండు పెరుగు లేదా మజ్జిగ పాలు బ్రెడ్డు రోగులకు పెట్టడం లేదు. అల్పాహారంలో పొంగల్ కిచిడి బ్రెడ్ ఇవ్వడం లేదు. తక్కువ దొరికే కాయగూరలు పెడుతూ పౌష్టికారం ఇవ్వడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. ఆహారం కూడా సరిగా ఉండకపోవడంతో తాము తినలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో మధ్యాహ్నం వండిన కూరలే పెడుతున్నారని, ఉదయం అల్పాహారంలో ఎగ్ ఫ్రైడ్ రైస్ అందిస్తున్నారని వారు తెలిపారు.

**స్వశక్తి సంఘ సభ్యురాలికి కాంట్రాక్ట్...**




సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల భోజన పంపిణీ కోసం గత 2022 సంవత్సరంలో టెండర్ నిర్వహించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం అల్పాహారంతో పాటు రెండు పూటలా భోజనం పెట్టడానికి 80 రూపాయలు గాను 79 రూపాయలకు జగిత్యాలకు చెందిన కాంట్రాక్టర్ ఎం శ్రీరాములు కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. వాస్తవానికి రెండు సంవత్సరాలు కాంట్రాక్టు పొందగా, మరో సంవత్సరం కాంట్రాక్ట్ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. దీని ప్రకారం ఒకసారి కాంట్రాక్ట్ పొందిన వారు మూడు సంవత్సరాల పాటు కొనసాగే అవకాశం ఉంటుంది. రెండు సంవత్సరాల తర్వాత శ్రీరాములు తన కాంట్రాక్టు పొడిగింపు కోసం దరఖాస్తు చేయకపోవడంతో తాత్కాలికంగా అతని వద్ద సబ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్న లక్ష్మీ అనే స్వశక్తి సంఘం సభ్యురాలుకు అధికారులు కాంట్రాక్ట్ అవకాశం కల్పించారు. ప్రభుత్వ నిబంధనలను ప్రకారం అనుభవం ఉన్న కాంట్రాక్టర్కు టెండర్ ప్రక్రియ ద్వారా కాంట్రాక్టు ఇవ్వాల్సి ఉంటుంది. ఒక సంవత్సరం కోసం అధికారులు స శక్తి మహిళలకు టెండర్ ద్వారా కాకుండా పాత కాంట్రాక్టర్కు ఇచ్చిన విధంగానే అప్పగించారు. అనుభవం లేని మహిళా గ్రూపు సభ్యురాలు నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఆహారం అందిస్తుండడం విమర్శలకు దారితీస్తుంది.



**ఉప్మా, ఇడ్లీ తినలేకుండా ఉంది..**
**... పర్ష శృతి, బాలింతరాలు, కొలనూరు**

గత నెల 26న ప్రసవం కోసం ఇక్కడ ఆసుపత్రిలో చేరాను. ఉదయం పూట ఉప్మా ఇడ్లీ పెడుతున్నారు. అవి తినలేకుండా ఉన్నాయి. ఒకరోజు అల్పాహారంలో ఎగ్ ఫ్రైడ్ రైస్ పెట్టారు. ఇదేమిటని అడుగుతే తింటే తినండి లేదంటే లేదన్నారు. ఒక పూటనే ఎగ్గు పెట్టారు. అరటిపండు, పాలు, బ్రెడ్ ఇవ్వడం లేదు. మధ్యాహ్నం వండిన కూరలు మళ్లీ డిన్నర్ లో కూడా పెట్టడం తో తినలేకపోయాను. అధికారులు దీనిపై చర్య తీసుకోవాలి.



**కూరలు తినకుండా ఉన్నాయి..**
**.... అంజలి, బాలింత స్త్రీ, సుల్తానాబాద్.**

ఆస్పత్రిలో ప్రసవం కోసం వచ్చాను. ఇక్కడ పెట్టే అన్నంలో కూరలు తినలేకుండా ఉన్నాయి. కాకర, బెండకాయ వంటివి పెడుతున్నారు ఆకుకూరలు పెట్టడం లేదు. ఒక పూటనే గుడ్డు పెడుతున్నారు. అరటిపండు, బ్రెడ్డు, పాలు ఇవ్వడం లేదు అన్నం కు బదులు రొట్టెలు కూడా ఇవ్వాలని అడుగుతే ఇవ్వడం లేదు. ఆహారం పంపిణీ చేసేవారు నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు.

**ఆహార పంపిణీ రోజు పరిశీలిస్తున్నాం..**
**... ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రమాదేవి**

ఆసుపత్రిలో రోగులకు ఆహార పంపిణీ విధానాన్ని ప్రతిరోజు తాము పరిశీలిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రమాదేవి తెలిపారు అయితే మీ పర్యవేక్షణ ఉండగా మెనూ ప్రకారం ఆహార పంపిణీ ఎందుకు అమలు జరగడం లేదని ప్రశ్నిస్తే అలాంటిది ఏమీ లేదని చెప్పుకు వచ్చారు. అయితే అక్కడే ఉన్న కాంట్రాక్టర్ లక్ష్మీ భర్త తాను పాత కాంట్రాక్టర్ చెప్పిన విధంగానే పెడుతున్నానని, మెనూ ప్రకారం పెట్టడం లేదని అంగీకరించారు.

అయినా డాక్టర్ రమాదేవి కాంట్రాక్టర్ ను వెనుకేసుకు వచ్చే ప్రయత్నంలో జేఎస్ఎస్కె స్కీము ఆగిపోయిందని ఆ కారణంగా కొత్త మెనూ అమలు చేయలేకపోతున్నామని చెప్పారు. అయితే పాత మెనూ ప్రకారం అయినా జరుగుతుందా అని ప్రశ్నిస్తే అది కూడా జరగడం లేదని తేలిపోయింది. దీంతో ఇకమీదట అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని డాక్టర్ రమాదేవి పేర్కొన్నారు.

స్వశక్తి సంఘం సభ్యురాలికి మెమో జారీ
... డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్

కాగా సుల్తాన్ బాద్ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్ ను వివరణ కోరగా ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెనూ ప్రకారం ఆహారం అందించని స్వశక్తి సంఘం సభ్యురాలికి వెంటనే మెమో జారీ చేయాలని కింది స్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా టెండర్ లేకుండా అనుభవం లేని వారికి ఆహారం అందించే పని ఎందుకు అప్పగించారని ప్రశ్నిస్తే, ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అలా చేయాల్సి వచ్చిందని తెలిపారు.

# నాడు ఎన్టీఆర్.. నేడు రేవంత్ రెడ్డి పేదల ఆకలి తీర్చడంలో ముందున్నారు ఎమ్మెల్యే

**ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 03(అక్షరం న్యూస్)**



ఓదెల మండలంలోని కొలనూరు గ్రామ రేషన్ షాపులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే సన్నవడ్లకు బోనస్.. రేషన్ షాపుల్లో సన్న బియ్యం..దేశంలోనే చారిత్రాత్మకం అని అన్నారునాడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అధికారంలోకి వచ్చినప్పుడు రూ.2కే కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టి పేదల ఆకలి తీర్చాడని, మళ్లీ సీఎం రేవంత్ రెడ్డి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యాన్ని అందిస్తూ మరో చరిత్ర సృష్టించాడని అన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు. సన్న బియ్యం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వానికి అదనంగా 3 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికీ పేదల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధతతో ప్రభుత్వం భరిస్తోందన్నారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా త్వరలోనే అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులను అందించనున్నట్టు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేసిందని అన్నారు. సన్న వడ్ల పంటలను ప్రోత్సహించేందుకు క్వింటాలకు రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గంలో అత్యధికంగా సన్న వడ్లను పండిస్తున్నారని తెలిపారు. దశలవారీగా ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల వంటి స్కీములను అమలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప తాసిల్దార్ జె సునీత డిప్యూటీ తాసిల్దార్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆళ్ల సుమన్ రెడ్డి పిట్టల రవికుమార్ ఆకుల మహేందర్ బోడ కుంటి చిన్నస్వామి గుండేటి మధు చీకట్ల మొండయ్య బోడ కుంటి శంకర్ గోపు నారాయణరెడ్డి సామ శంకర్ . రెడ్డి రజనీకాంత్ పడాల రాజు మల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు సిరిసిటీ రాహుల్ గౌడ్ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ బైరి రవి గౌడ్ ఈరవేన శంకర్ తో పాటు సోప్పరి రాజయ్య గుండేటి ఐలయ్య యాదవ్ అంబాల కొమురయ్య తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెసులో కాక రగులుస్తున్న ఇంటికూల్చివేత

## సొంతపార్టీ నేతలపై ఘాటు విమర్శలు -సారయ్యగౌడును పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

## బాధితులను పరామర్శించిన మాజీ చైర్మన్ రాజయ్య -టీపీసీసీ ప్రచార కార్యదర్శి భూషణవేన రమేష్ గౌడ్

**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 03 అక్షరం న్యూస్**

జిల్లాకేంద్రంలో సంచలనం సృష్టించిన పేద విశ్వబ్రాహ్మణుడి ఇంటి కూల్చివేత కాంగ్రెస్ పార్టీలో కాక రగులుస్తోంది.ఇంటిని కూల్చివేయడంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కాల్వశ్రీరాంపూర్ మాజీ జడ్పిటీసీ గోపగాని సారయ్య గౌడ్ హస్తం ఉందని సొంత పార్టీ నేతలు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు గురువారం బాధితుడు దేవరకొండ సత్యనారాయణ కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ మునిసిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య,టిపిసిసి ప్రచార కార్యదర్శి భూషణవేన రమేష్ గౌడ్ పరామర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నేత సారయ్య గౌడ్ పై నిప్పులు చెరిగారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పక్కనే ఉంటూ ఆయనకు చెడ్డపేరు తీసుకురావడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని రాజయ్య తేల్చి చెప్పారు.

మాజీ ప్రజాప్రతి నిధిగా బాధితుల పక్షాన న్యాయం చేయాల్సింది పోయి, పోలీసులను అడ్డం పెట్టుకొని ఇంటిని ఎలా కూలుస్తారని ప్రశ్నించారు.కోర్టు ఆదేశాల్లో ఎక్కడా పోలీసులు ప్రొటెక్షన్ చేయాలని లేదని,అలాంటప్పుడు పోలీసుల కు ఎందుకంతంత అత్యుత్సాహమని నిలదీశారు. ఇందులో న్యాయవాదుల ప్రమే యం ఉందని అనుమానాలు వ్యక్తపరిచారు.పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించిన కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పిటీసీ గోపగాని సారయ్య గౌడును పార్టీ నుండి సస్పెండ్ చేసేలా రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేస్తామని సీనియర్ కాంగ్రెస్ నేత భూషణవేని రమేష్ గౌడ్ తెలిపారు. బాధితుల పక్షాణ చివరివరకు నిలుస్తామని,కులం పేరుతో రాజకీయాలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.వారివెంట కాంగ్రెస్ నాయ కులు దోమల శ్రీనివాస్,అక్కపాక నరేష్,విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు విజయగిరి శ్రీనివాస్,కట్ట సదానందం, బసవ పాత్రుని వెంకటనర్సయ్య, శ్రీరా మోజు రాజు, విజయగిరి వెంకటేష్,కట్ట మనోహర్, బెజ్జంకి శ్రీనివాస్, కటుకోజ్వల రమేష్,ముత్తోజు రాజు,బస్వ పాత్రుని శంకర్,జక్కోజు రమేష్,తదితరులు ఉన్నారు



# త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మాతా శిశు ఆసుపత్రికి చేరుకున్న 35 లక్షల విలువ గల పరికరాలు

### మాతా శిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి , ప్రతినిధి ఏప్రిల్-03 అక్షరం న్యూస్**



త్వరలోనే పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. గురువారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మాత శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు వచ్చిన పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద వార్మర్స్ ,డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్ ,సక్షన్ అపారేటస్బబ్ల్ సి పాప్ ,వెంటిలేటర్ఇన్ఫ్యుశాన్ పంప్ ,సిరంజ్ పంప్ పోర్టబుల్ %శ% రే వంటి పరికరాలను అందించారని కలెక్టర్ తెలిపారు.నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు అవసరమైన 35 లక్షల విలువ చేసే వివిధ వైద్య పరికరాలు మాత శిశు ఆసుపత్రికి చేరుకున్నాయని, వీటిని త్వరగా అమర్చి నవ జాత శిశు కేంద్రం ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలో శానిటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పిల్లల వైద్య నిపుణులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

## సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### -కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షులు శివరామకృష్ణ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఏప్రిల్ 3 అక్షరం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పంపిణీ చేస్తున్న సన్న బియ్య పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షులు సోన్నాయి టెంకం శివరామకృష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో దొడ్డు బియ్యం తినలేక సన్నబియ్యం కొనలేక పేద ప్రజలు పలు రకాల ఇబ్బందులు పడ్డారని దీంతో దొడ్డు బియ్యం పక్కదారి పట్టాయని అన్నారు. నాణ్యమైన సన్నబియ్యాన్ని తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రానున్న రోజుల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజానికం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగ ఉపాధి కోసం రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులైన వారు ఈనెల 14వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే సుమారు నాలుగు లక్షల సబ్సిడీ రుణాలను ఆయా యూనిట్ల పేరిట సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు

# లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా: అఫ్రోజ్ పట్టణ అధ్యక్షుడిగా: ఇర్ఫాన్



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 3/అక్షరం న్యూస్:**

లింగంపేట్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడిగాఅఫ్రోజ్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా ఇర్ఫాన్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షు డు అఫ్రోజ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ అ ధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తె లిపారు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల సహాయ సహకారాలతో మండలంలో కాం గ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలి పారుఈకార్యక్రమంలో మండలకాంగ్రెస్ పా ర్టీ అధ్యక్షుడు బూర నారాగౌడ్ రాష్ట్ర మైనా రిటీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ ప ట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్ మాజీ మండ ల అధ్యక్షుడు ఎల్లమయ్య వర్కింగ్ ప్రెసిడెం ట్ దశరథ్ నాయక్ యువత అధ్యక్షుడు రా మకృష్ణ గౌడ్ దుశెట్టి అశోక్ మాజీఎంపిటిసి యాదుల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు దుషానూర్ తదితరులుమండల కేంద్రానికి చెందినమైనారిటీ నాయకులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

## మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :**

పేదలు, ధనికులు అనే తేడా లేకుండా అందరూ ఒక్కటేనని భావంతో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, మాజీ కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. నిరు పేదలు కూడా నాణ్యమైన సన్న బియ్యంతో భోజనం చేయాలన్నది ప్రభుత్వం ఉద్దేశంగా ఆయన అభివర్ణించారు. ఇందులో భాగంగా ప్రతి తెల్ల రేషన్కార్డుదారునికి సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. దీన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పేద ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగించుకోవాలి

### నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి మాజీ ఎంపిటిసి నాగేష్ యాదవ్

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :**



పేద ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగించుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి మాజీ ఎంపిటిసి నాగేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలన్న సదుద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా ఇకపై ప్రతి నెల దొడ్డు బియ్యంకు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందన్నారు. సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.

# నార్సింగి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు చొరవ

### - అవార్డు అందుకున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి




**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :**

నార్సింగి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందు ఉంచేందుకు పని చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో నార్సింగి పురపాలక సంఘం 85 శాతం పైగా ఇంటి పన్ను వసూళ్లు సాధించినందుకు, గత మూడు సంవత్సరాలుగా సాధించిన ఉత్తమ ఫలితాలకు గాను రెండు అవార్డులను సీడీఎంఏ టికే శ్రీదేవి చేతుల మీదుగా అందజేశారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి


**జఫర్ గడ్, ఏప్రిల్ 03,అక్షరం న్యూస్:**

వర్ధన్నపేట మండలం దివిటిపల్లి గ్రామానికి చెందిన జోగు ఉప్పలమ్మ జఫర్ గడ్ మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో ఉన్న తన బంధువుల యొక్క ఫంక్షన్ కి గురువారం ఉదయం హాజరు అయి తిరిగి అదే గ్రామానికి చెందిన కంజర్ల దయాకర్ ద్విచక్ర వాహనం పై కూర్చొని తన సొంత గ్రామానికి వెళ్తుండగా జఫర్గడ్ గ్రామ శివారులో ద్విచక్ర వాహనానికి ఒక్కసారిగా కుక్క అడ్డు రావడం తో సడన్ బ్రేక్ వేయడంతో అదుపు తప్పి బైక్ వేనక కూర్చున్న ఉప్పలమ్మ రోడ్డు పై పడడంతో ఆమె తలకు గాయం అయి అక్కడిక్కడే మృతి చెందటం జరిగింది. ఆమె కుమారుడు అయిన జోగు కళింగం ఇచ్చిన పిర్యాదు మేరకు జఫర్ గడ్ ఎస్ఐ రామ్ చరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

### - కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్03:**



రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకుని ఆర్థికంగాఅభివృద్ధి చెందాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మండల పరిషత్ కార్యాలయంను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి, రాజీవ్ యువ వికాస పథకం కింద ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను, అలాగే తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీకి సంబందించిన వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, మైనార్టీ యువతీ, యువకులకు ఉపాధీ అవకాశాలు కల్పించేంద కు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోందని. నిరుద్యోగ యువత ఈ పథకం కింద స్వయం ఉ పాధి యూనిట్లు నెలకొల్పుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియ, మోడల్ ఇంటి నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడీవో గార్ల పాటి శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు. తహసీల్దార్ మోహ్సిన్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలా సన్న బియ్యం పంపిణీ



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 3 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల ద్వారా పేదలకు అందించే సన్న బియ్యం కార్యక్రమాన్ని పండుగలా...కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించారు. గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున రేషన్ షాపు కు వచ్చి ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులు గుమ్మడి విజయ్ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని అన్నారు.గత ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తే పేద ప్రజలు అమ్ముకునే వారని సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు పేద ప్రజల నేత అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ డైరెక్టర్ సోమచంద్రయ్య, మాజీ సర్పంచ్ నాగపురి లీలావతి తిరుపతి, మాజీ ఎంపీటీసీ నిర్మల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ స్వప్న తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ పడాల వీరన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు నగునూరి సంపత్, మ్యాదరవేణి పోషాలు, భూస పరుశరాములు, వేల్పూరి సత్యనారాయణ, కోరేపు రాజయ్య,రేషన్ డీలర్ అశోక్ రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు రవిస్ బ్రిలియంట్ లో 'స్పెన్ ఎక్స్ పో'

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :**

భారత అంతరిక్ష పరిశోధ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్, కెఐ ల్యాబ్ సహకారంతో కాటేదాన్ శాంతినగర్ లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో ఈనెల 5వ తేదీన 'స్పెస్ ఎక్స్ పో' నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగే ఈ ఎక్స్ పో లో విద్యార్థులకు పరిశోధనల నమూనాల తయారీకి కావలసిన అద్భుతమైన అనుభవం లభించనుందన్నారు. విద్యార్థుల్లో సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారాలను చూపే ఆలోచనల దిశగా ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి తదితరులు హాజరవుతారని రజినీకాంత్ తెలిపారు.

# దొడ్డి కొమరయ్య చిరస్మరణీయుడు ఎస్ వెంకటేష్

### పాలమూరు కురువ సంఘం హైదరాబాద్, పాలమూరు కురువ సంఘం జంట నగరాల



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :**

దొడ్డి కొమరయ్య చిరస్మరణీయుడని పాలమూరు కురువ సంఘం హైదరాబాద్, పాలమూరు కురువ సంఘం జంట నగరాల అధ్యక్షులు ఎస్ వెంకటేష్ అన్నారు. గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని బాబుల్ రెడ్డి నగర్ లో హైదరాబాద్ పాలమూరు కురువ సంఘం కార్యాలయంలో సంఘం వ్యవస్థాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య 98 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు, ప్రముఖ నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య, శోషిత వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా వీరుడని కొనియాడారు. ఆయన త్యాగాలను గుర్తు చేసుకుంటూ, సమాజంలో సమానత్వం, న్యాయం, ఐక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు, సంఘం పెద్దలు, పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జట్రం కృష్ణ, హెపీకేఎస్ కార్యదర్శి రామ్ చందర్, ఉప్పల్ శ్రీను, మల్లేష్, అశోక్ కుమార్, రాజ్ కుమార్, ప్రవీణ్, సన్నీ, ఆనంద్, రఘు, రవి, శేఖర్, శంకర్, శ్రీశైలం, సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రౌడీషీటర్స్ కి కౌన్సిలింగ్

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..లి**
**రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా.... మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తాం పిడి యాక్ట్ అమలు చేస్తాం: పెద్దపల్లి డిసీపీ కరుణాకర్,లి**
**ఏలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన తో ఉంటే రౌడీ షీట్ ఎత్తివేస్తాం**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్ల ప్రవర్తన లో మార్పు కోసం రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలు మేరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. డిసీపీ కర్ణాకర్ రౌడీషీటర్ల నేర చరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు , ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిసీపీ కరుణాకర్ మాట్లాడుతూ....లి ఈరోజు నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారి పేర్లు గాని, మొహాలు గాని ఎలాంటి కేసులోనైనా, గ్రూపు తగాదాలలో ఐనా ఎవరి ప్రోద్బలంతో, ప్రభలంతోనైనా, ఎవరైనా ఫోన్లు లలో చెప్పడం వలన గాని నేరాలలో పాలుపంచుకోకూడదు ఈరోజు కౌన్సిలింగ్ హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాలలో పాలుపంచుకుంటే చట్టం లో ఉన్న ఆక్ట్ ల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడప వలసి వస్తుందని డిసిపి గారు హెచ్చరించారు. కౌన్సెలింగ్ నిర్వహించడానికి ప్రధాన కారణం మీ నేర ప్రవృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనడం మెలగాలని అన్నారు. చెడు బుద్ధితో కొంతమంది చెప్పిన మాటలు విని,నమ్మి చట్ట వ్యతిరేకమైన కార్యకాలపాలు పాల్పడితే.... జైలు పాలు అవడం తప్పదు. బిర్యాని ప్యాకెట్లు, మందు, కొంత డబ్బు లభిస్తుందేమో కానీ అది శాశ్వతమైనది కాదు. రౌడీ షీటర్ల పై ప్రత్యేకంగా ఉంటుందని ప్రతిరోజు పోలీస్ స్టేషన్ పిలిపించవచ్చు, రాత్రి, పగలు సమయంలో మీ ఇండ్లను సందర్శించి మిమ్మల్ని చెక్ చేయడం జరుగుతుందన్నారు. మీపై ఒక ప్రత్యేక టీం చేత నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది మిమ్మల్ని గమనిస్తూ ఉంటాం అన్నారు. మిమ్మల్ని ఎవరైనా ప్రలోభ పెట్టిన మీకేం కాకుండా మేము చూసుకుంటామని ధైర్యం చెప్పిన ఎలాంటి నేరాలు పాల్పడకూడదు. గతంలో నేరాలకు పాల్పడిన వారు.. నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది కావున "నేరస్థులు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం" అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.ఏ నేరం చేసినా%ట% పోలీసులు గుర్తిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరం చేసే ముందు, మీరు రౌడీ షీటర్ అని మీ ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య కలిగించిన, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.హత్య నేరాలకు పాల్పడిన కేసులలో నిందితులకు జీవిత ఖైదు పడే విధంగా కృషి చేయాలని అధికారులు ఆదేశించారు కొంతమంది తమ ఫ్రెండ్స్ ను కొట్టారని, కొంతమంది మెప్పు కోసం, డబ్బుల కోసం జల్సాలకి, మత్తు పదార్థాలకు అలవాటు పడి గొడవలకు, నేరాలకు పాల్పడుతున్నారు, చట్టాన్ని చేతులకు తీసుకొంటున్నారు అది చట్టరీత్యా నేరం స్నేహితులు, ఇతరుల కోసం చట్ట వ్యతిరేకమైన కార్యాకలపాలకు పాల్పడి కేసులు నమోదు అయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు. ఏదైనా సమస్య ఉన్న, అపాయం ఉన్న, ఎవరైనా దాడులకు పాల్పడిన, ఇబ్బంది కి గురి చేసిన పోలీస్ వారిని సంప్రదించాలని, డయాల్ 100 కి కాల్ చేయాలని సూచించారు. వెంటనే పోలీస్ స్పందిస్తారు అన్నారు.? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన లక్ష్యంగా స్పష్టమైన ఆదేశాలు జారి చేయడం జరిగింది దానికి అనుగుణంగా గంజాయి నిర్ములనపై పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని కొంతమంది రౌడీషీటర్లు నేర ప్రవృత్తి కలిగిన నేరస్తులు గంజాయి సరఫరా చేసే విషయంలో అమ్మే విషయంలో పాల్గొంటున్నారని సమాచారం ఉంది అలాగే గాంజాని కొంతమందికి అలవాటు చేయించి వారి ద్వారా నేరాలు చేపిస్తున్నారని సమాచారం ఉంది నేర ప్రవృత్తి కలిగిన రౌడీ షీటర్ లైన ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలు పాల్పడినట్లు అయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించినారు పిడి యాక్ట్ అమలు చేస్తమన్నారు. ఈరోజు నుండి రౌడీ షీటర్స్ ఉన్న వారు ఎలాంటి నేరాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలతో పాటు పిడి యాక్ట్ అమలు చేస్తామని తెలిపారు.

కొంతమంది ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించే సమయంలో రాళ్లు, చెప్పులు విసరడం, కర్రలతో కొట్టడం చేస్తున్నారు. ప్రతిదీ రికార్డు చేయడం జరుగుతుంది దాని ప్రకారం చేసిన చర్యకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది చట్టం నుండి తప్పించుకోవడం ఉండదు. రౌడీ షీటర్ ఉన్న వ్యక్తులు చేసే పనుల వల్ల సమాజంలో వారి కుటుంబ సభ్యులు అయినా భార్య పిల్లలు తల్లిదండ్రులు అన్నతమ్ములు అక్క చెల్లెలు ఇతర బంధువులు ఇబ్బంది పడే సందర్భాలు చాలా ఉన్నాయి కాబట్టి రౌడీషీట్ ఉన్న ప్రతి వ్యక్తి తన ప్రవర్తన మార్చుకొని సమాజంలో సక్రమాణం మార్గంలో నడవాలని సూచించనైనది. రౌడీ షీటర్ యొక్క పిల్లలు చదువుకున్న సందర్భంలో కానీ చదువుకొని ఉన్నత స్థానంలో ఇతర దేశాల్లో ఉన్నప్పుడు వారి పైన రౌడీషీట్ ఉన్నట్టయితే కనీసం వారి పిల్లలను కూడా చూడ్డానికి వెళ్లే అవకాశం ఉండదు . ఇది రౌడీషీటర్ ఉన్న ప్రతి వ్యక్తి గమనించాలని సూచించనైనది నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని డిసీపీ గారు అన్నారు.

ఈ సందర్భంగా చాలా కాలం నుండి రౌడీషీటు ఓపెన్ అయి ఉండి గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తు లను గుర్తించి వారి యొక్క రౌడీషీట్లను తీసేసే ప్రయత్నం చేస్తామని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత రమేష్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రవీందర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి రెస్టారెంట్‌లో భారీ అగ్నిప్రమా



**జ్యోతి నగర్ ఎన్ టి పి స ఏప్రిల్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం**

ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ ఆనుకొని వెళ్లే రాజీవ్ రహదారి పక్కన గల. గల ఖుషి ఫ్యామిలీ రెస్టారెంట్ లో గురువారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ జరిగి పెద్ద ఎత్తున పంటలు చెలరేగాయి. , గోదావరిఖని అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే చేరుకుని మంటలను ఆర్పి వేశారు . ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ రాజీవ్ రహదారి మెయిన్ రోడ్డు సమీపంలో యాక్సిస్ బ్యాంక్ పైన ఫస్ట్ ఫ్లోర్ లో గల ఖుషి ఫ్యామిలీ రెస్టారెంట్ లో తెల్లవారుజామున 4: 30 గంటల ప్రాంతంలో భారీ ఎత్తున పొగతో మంటలు ఎగిసిపడడంతో సమీపంలోనే ఉంటున్న రెస్టారెంట్ వర్కర్లు గమనించి స్థానిక పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన చేరుకొని ఫైర్ ఇంజన్ సహాయంతో సుమారు రెండు గంటల పాటు ఉండి మంటలను అరికట్టారు, రెస్టారెంట్ లో గల ఫర్నిచర్ కిచెన్ ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి , రెస్టారెంట్ లో అగ్ని ప్రమాదం వల్ల భారీగా పొగ కమ్ముకొని ఉండటంతో మంటలను ఆర్పేందుకు కొద్దిసేపు ఇబ్బంది పడాల్సి వచ్చింది ఎన్ టి పి సి ఎస్ ఐ ఉదయ్ కిరణ్ రెండు గంటలపాటు అక్కడే ఉండి తమ సిబ్బంది కలిసి మంటలను ఆపివేసినందుకు కృషి చేశారు, ఈ ప్రమాదం లో రెస్టారెంట్ లో విలువైన ఫర్నిచర్ దగ్ధ మైనట్లు రెస్టారెంట్ యజమాని తెలిపారు .

## ఈ నెల 5న రవిస్ బ్రిలియంట్ లో 'స్పేస్ ఎక్స్ పో'

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :**

భారత అంతరిక్ష పరిశోధ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్, కెఐ ల్యాబ్ సహకారంతో కాటేదాన్ శాంతినగర్ లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో ఈనెల 5వ తేదీన 'స్పెస్ ఎక్స్ పో' నిర్వహించనున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగే ఈ ఎక్స్ పో లో విద్యార్థులకు పరిశోధనల నమూనాల తయారీకి కావలసిన అద్భుతమైన అనుభవం లభించనుందన్నారు. విద్యార్థుల్లో సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారాలను చూపే ఆలోచనల దిశగా ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి తదితరులు హాజరవుతారని రజినీకాంత్ తెలిపారు.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి...


**కామ్రేడ్ చిలుక శంకర్ జిల్లా నాయకులు సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ**




**జ్యోతి నగర్ఎ న్టిపిసి ఏప్రిల్ 3పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలిని ఏప్రిల్ 8నా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నా పోస్టర్ ఎన్ టి పి సి. టౌన్ లోని ఐఎఫ్టీయు కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ .(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండ కు తెగబడుతున్నాయని అన్నారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి ఆదివాసి జాతిని స్వదేశీ,విదేశీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం హతమారుస్తున్న విధానాన్ని దేశంలోని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు,మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని అన్నారు. సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఎప్రిల్ 8న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో ధర్నా చౌక్ (ఇందిరా పార్క్) వద్ద మహా ధర్నా ను తలపెట్టింది. ఈ ధర్నా లో పాల్గొని మధ్య భారతంలోని ఆదివాసీ ప్రజానీకం జల్, జంగిల్, జామీను– ఇజ్జత్ హమారా హై" అంటూ అడవిని, అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటం పై క్రూర మారణకాండను నిరసిద్దామని అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నదన్నారు అడవుల్లో అపారమైన ఖనిజ సంపదను ఖనిజ నిక్షేపాలను వనరులను రక్షించడం ద్వారానే తమ జీవిత మనుగడ ఆధారపడి ఉందని పోరాడుతున్న అడవి బిడ్డలకు కొండంత అండగా నిలబడుదాం అన్నారు ఈ గోడపత్రి ఆవిష్కరణ కార్యక్రమం లో లిసిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బి బుచ్చన్న, పుట్టపాక స్వామి, ఎన్టీపీసీ టౌన్ నాయకులు జి కుమార్, జి రాజయ్య, ఏ రవి, ఆర్ రాయమల్లు, యస్ చందు, డి రమేష్, ప్రభాకర్, డి రవి, యు వసంత్, పి వెంకటస్వామి, ఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 18వ డివిజన్ లో సమస్యల పరిష్కారానికి చొరవ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ డివిజన్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని ఫార్చ్యూన్ మేడ్ హౌస్ కాలనీలో డ్రైనేజ్ సమస్య తలెత్తడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ మున్సిపల్ ఆఫీసర్ వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డిని పిలిపించి ఇక్కడి నుండి ఎక్కడ వరకు డ్రైనేజ్ పైపులైన్ తీసుకెళ్లాలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సమస్య పరిష్కారానికి అధికారులతో చర్చిస్తామన్నారు.

## లి14వ డివిజన్ లక్ష్మీపురం ఎలకలపల్లి గేట్ ప్రాంతంలో ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ సి డి ద్వారా ఐమస్ సోలార్ లైట్లు (సెంటర్ లైట్స్) మంజూరు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ అన్న గారి చొరవతో 14 డివిజన్ ప్రాంతంలోని ఎలుకలపెల్లి గేట్ ,లక్ష్మి పురం ప్రాంతంలో ఎన్ టి పి సి సి ఎస్ ఆర్ సి డ ద్వారా సుమారుగా 3 ఐ మాస్ సోలార్ లైట్లు రెండు లక్షలతో మంజూరు చేశారు. కందుల సతీష్ ఆధ్వర్యంలో లక్ష్మి పురం ఎస్సీ కాలనీ, ఆటో స్టాండ్, బొద్రాయి, వీరళ్ల పల్లి, ఎనకలపల్లి గేటు , మెన్ రోడ్డు కూడలి లో ఈ యొక్క సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది డివిజన్ ప్రజలు చాలా సంతోషాన్ని తెలియజేస్తూ ఈ సోలార్ లైట్లు మంజూరు చేయడానికి కృషిచేసిన గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ కి కందుల సతీష్ జిల్లా అధికార ప్రతినిధి మాజీ కార్పొరేటర్ 14 డివిజన్ ప్రజల వారికి కృతజ్ఞతలు తెలిపారు. యొక్క కార్యక్రమంలో కందుల సతీష్, చిలుముల కుమారస్వామి, కొమురయ్య, డిష్ చందయ్య, ఇమమం సునీల్, రాజయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు

## బీజేఎంసీ శాంతినగర్ కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి సహకరిస్తా

**-మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి**



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ శాంతినగర్ కాలనీలో నీటి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మహిళలు నీటి సమస్యను పరిష్కరించాలని మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డిని కలిసి వివరించారు. ఈ మేరకు సమస్యపై సానుకూలంగా స్పందించిన మాజీ డిప్యూటీ మేయర్ సమస్య పరిష్కారానికి తన వంతుగా సహకరిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు మున్సిపల్ అధికారులకు పట్టవా..?

**– ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు**




**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :**

మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం గుడ్ మార్నింగ్ మణికొండలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని సాయిరాంకాలనీలో సందర్శించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజ్ మొత్తంగా వచ్చి సాయిరాం కాలనీ వద్ద కలుసుకొని ముందుకు సాగుతున్నందు వల్ల ప్రతీ ఇంటి వారు వారం వారం పని కట్టుకొని డ్రైనేజ్ క్లీన్ చేయించుకోవాల్సి వస్తుందన్నారు. వీధి దీపాలు గత చాలా రోజులుగా వెలుగడం లేదని, పర్యవసానంగా వయోజనులు చీకట్లో క్రింద పడడం కూడా జరిగిందని, ఈ విషయమై విద్యుత్శక్తి అధికారులకు ఎన్నోసార్లు పిర్యాదు చేసినా ప్రయోజనం లేదని తెలిపారు. వీధి కుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని ఆ విషయమై నేడు పసి బాలికపై వీధి కుక్కలు దాడి చేయబోగా ప్రత్యక్షంగా చూడడం బాలికను కాపాడడం జరిగిందని వివరించారు. ఎండా కాలం రాక ముందు నుండే నీటి ఎద్దడి మొదలైందని, వేళా పాలా లేకుండా కేవలం అరగంట సేపు మాత్రమే మంచి నీటి సరఫరా అవుతుందని స్థానిక ప్రజలు తెలిపారు. మున్సిపల్ అధికారులు వీదులను శుభ్ర పరచడానికి సఫాయి కర్మచారులను వారం రోజులకు ఒక మారు పంపడం వలన వీధి మొత్తంగా చెత్తతో నిండి ఉంటున్నదని అన్నారు. ఎగుడు దిగుడు రహదారులతో ద్విచక్ర వాహనదారులు ఢీ కొట్టుకుంటున్నారని తెలిపారు. అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్, బుద్ధోలు బాబు, మల్యాద్రి నాయుడు, శ్రీనివాస్ చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్ యాలాల, బండమీది మల్లేష్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, చెరుకూరి బాలాజీ, రమణ మూర్తి, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ యోజన ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలి

**వట్టినాగులపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మక్త గణేష్ సింగ్**



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఏప్రిల్ 03/అక్షరం న్యూస్ :ఐ**

రాజీవ్ యువ వికాస్ యోజన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గండిపేట్ మండల్ వట్టినాగులపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మక్త గణేష్ సింగ్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ వికాస్ యోజన పథకానికి అర్హులు అయిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. సొంతగా వ్యాపారాన్ని ప్రారంభించాల నుకునే వారు రాజీవ్ వికాస్ ఒక గొప్ప అవకాశం అన్నారు. రాజీవ్ వికాస్ యోజన రూ.4 లక్షల వరకు ప్రభుత్వం రుణం అందిస్తుందన్నారు. రూ.4 లక్షల రుణంలో సబ్సిడీ కూడా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా ఎస్. సి, ఎస్ టి, బీసీ, మైనారిటీలు, ఈబీసీ /ఈ డబ్ల్యూ ఎస్ వర్గాల వారికి రూ. 4 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు అన్ని తెలిపారు.

# 4వేలు ఉంటే చాలు..

## ఈ పనితో ఇంటి నుంచే ప్రతి నెలా రూ.85 వేలు గ్యారెంటీ..



ఉద్యోగావకాశాల కోసం తిరిగి తిరిగి అలసిపోయారా లేదా చేస్తున్న జాబ్ వదిలేసి సొంతంగా తక్కువ పెట్టుబడితో బిజినెస్ చేయాలని ఆలోచిస్తున్నారా.. అయితే ఈ ఐడియా మీకోసమే..పరోక్షంగా భారతీయ రైల్వేకు సేవలందిస్తూ ఇంట్లో కూర్చునే లక్షల్లో సంపాదించే మార్గముందని మీకు తెలుసా..చదివిన చదువుకు తగిన ఉద్యోగం దొరక్క ఇబ్బందిపడుతున్న వారెందరో. ఉన్న ఊళ్లో ఉపాధి దొరక్క.. సిటీల్లో పనిచేయలేక సతమతమయ్యేవారిది మరో బాధ. నెలంతా కష్టపడ్డా ఒక్కరోజులోనే జీతానికి రెక్కలొచ్చి ఎగిరిపోతుంది. అదే సొంతూళ్లో అయితే భారీ రెంట్లు, అనవసర ఖర్చులు ఉండనే ఉండవు. ఈ ఉద్దేశంతోనే చాలామంది ఇంట్లోనే ఉండి చేయగలిగే వ్యాపారం ఏదైనా ఉందా అని అన్వేషిస్తుంటారు. అలాంటివారికోసమే ఈ ఐడియా. పల్లె, పట్టణం, సిటీ ఎక్కడ నుంచిట్కనా ఈ పని చేసుకోవచ్చు. పెట్టుబడి పెట్టడానికి ఎక్కువ డబ్బు లేదని బాధపడేవారికి రైల్వే టికెట్ బుకింగ్ వ్యాపారం బెస్ట్ ఛాయిస్. ప్రతి నెలా ఎక్కువ శ్రమపడకుండానే లక్షల రూపాయలు సంపాదించవచ్చు. అందుకోసం మీరు ముందుగా రైల్వే ఏజెంట్‌గా అవకాశం సంపాదించాలి. అది కూడా చాలా సింపుల్.

భారతీయ రైల్వే ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ అని చాలామందికి తెలిసే ఉంటుంది. సామాన్యులు తక్కువ ఖర్చుతో ఎక్కడికైనా ప్రయాణించగలిగే రవాణా వ్యవస్థ ఇదొక్కటే. ఇక రైళ్లలో టికెట్ బుకింగ్ కోసం ఎంత పోటీ ఉంటుందో మీకు తెలిసే ఉంటుంది. ఏడాది మొత్తం ఒకే తరహా డిమాండ్ ఉన్నది రైల్వే టికెట్లకు ఒక్కటే. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (%×=జుజ%) ప్రయాణీకులకు టికెట్ బుకింగ్ సహా అనేక సౌకర్యాలను అందిస్తుందని తెలీనివారుండరు. అయితే, ఏజెంట్‌గా మారితే రైల్వే టికెట్ బుకింగ్ వ్యాపారం ప్రారంభించవచ్చని అతి తక్కువ మందికే తెలుసు.రైల్వే టికెట్ కౌంటర్‌లో క్లర్కులు టిక్కెట్లు జారీ చేసినట్లే టికెట్ ఏజెంట్లు కూడా ప్రయాణీకులకు రైల్వే టిక్కెట్లు జారీ చేయాలి. 18 ఏళ్లు నిండిన వారెవరైనా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి ఏజెంట్ అవకాశం కోసం నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ, మీకు ఒక షాప్, కంప్యూటర్, ప్రింటర్, ఇంటర్నెట్ కనెక్షన్, వీటిని ఆపరేట్ చేయగలిగే కనీస నైపుణ్యం ఉందనే రుజువులు సమర్పించాల్సి ఉంటుంది. తర్వాత కేవలం రూ.3999 రుసుము చెల్లిస్తే చాలు. రైల్వే టికెట్ బుకింగ్ ఏజెంట్ అవుతారు. ఒక్కసారి ఈ అవకాశం వస్తే ఈ పనిచేస్తూ ప్రతి నెలా లక్షల రూపాయలు సంపాదించవచ్చు.

రిజిస్ట్రేషన్ రుసుము ఎంత?...టికెట్ ఏజెంట్ కావాలంటే సంవత్సరకాల వ్యవధికి కట్టాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 3,999. 2 సంవత్సరాలకు అయితే ఫీజు మొత్తం రూ. 6,999. మీరు రెండు సంవత్సరాలు ఏజెంట్‌గా పనిచేయాలని కోరుకుంటున్నారా లేదా ఒక సంవత్సరం మాత్రమే ఏజెంట్‌గా ఉండాలనుకుంటున్నారా అనేది మీ ఇష్టం. ఈ రుసుమును జమ చేసిన తర్వాత మీరు ఏజెంట్‌గా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ పొందుతారు. ఆ తర్వాత మీరు రైల్వే కింద టికెట్ ఏజెంట్‌గా పనిచేయడం మొదలుపెట్టవచ్చు.


నెలలో ఎన్ని టిక్కెట్లు అమ్మవచ్చు?.. టికెట్ ఏజెంట్ అయిన తర్వాత మీరు ఒక నెలలో 100 టిక్కెట్లను బుక్ చేస్తే ఒక్కో టికెట్‌పై రైల్వేకు రూ. 10 రుసుము చెల్లించాలి. 101 నుంచి 300 టిక్కెట్లు బుక్ చేస్తే ఒక్కో టికెట్‌పై రూ.8 రుసుము చెల్లించాలి. నెలలో 300 కంటే ఎక్కువ టికెట్లు బుక్ చేస్తే ఒక్కో టికెట్ కు రూ.5 చొప్పున రుసుము చెల్లించాల్సి ఉంటుంది. మీరు ఒక నెలలో ఎన్ని టిక్కెట్లనైనా బుక్ చేసుకోవచ్చు. అంటే టికెట్ బుకింగ్‌పై ఎటువంటి పరిమితి లేదు. ఏజెంట్‌గా నమోదైన ఎవరైనా 15 నిమిషాల్లోనే తక్షణ టికెట్ బుకింగ్ సౌకర్యం పొందుతారు.

ఎంత కమిషన్ వస్తుంది?..

నాన్ ఏసీ కోచ్ టికెట్ బుక్ చేసుకుంటే మీకు ఒక్కో టికెట్ కు 20 రూపాయల కమీషన్ లభిస్తుంది. ఏసీ క్లాస్ టికెట్ బుక్ చేసుకుంటే ఒక్కో టికెట్ కు 40 రూపాయల కమీషన్ వస్తుంది. ఇది మాత్రమే కాదు. ప్రతి టికెట్ ధరలో ఒక శాతం ఏజెంట్‌కు లభిస్తుంది. ఈ పని మొదలుపెట్టాక ప్రతి నెలా మినిమం రూ.85వేలు సంపాదించవచ్చు. ఏజెంట్ కావడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే టిక్కెట్ల బుకింగ్‌పై ఎటువంటి పరిమితి లేదు. మీరు ఎంత ఎక్కువ టిక్కెట్లు బుక్ చేసుకుంటే అంత ఎక్కువగా సంపాదించగలుగుతారు. ఇదే కాకుండా ఏజెంట్లు 15 నిమిషాల్లోనే టిక్కెట్లను బుక్ చేసుకునే అవకాశాన్ని పొందుతారు. వీళ్లు దేశీయ రైల్వే టికెట్ బుకింగ్‌తో పాటు అంతర్జాతీయ రైల్వే టిక్కెట్లను కూడా బుక్ చేసుకోవచ్చు.

# బిజినెస్

## బేర్ దెబ్బ



గత వారం వరుసగా ఆరు రోజుల పాటు భారీ ఎత్తున పెరిగిన భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ భారీ నష్టాల బాటన పయనించాయి. నిన్న నిఫ్టీ 10 పాయింట్లు, సెన్సెక్స్ 32 పాయింట్ల లాభంతో గట్టెక్కగా, ఇవాళ బుల్ దెబ్బకు బేర్ మాన్నాయి. ఇవాళ నిఫ్టీ 181 పాయింట్లు కోల్పోగా, సెన్సెక్స్ 728 పాయింట్లు నష్ట పోయింది. నిన్న బ్యాంక్ నిఫ్టీ ఇండెక్స్ 97 పాయింట్లు కోల్పోగా, ఇవాళ ఉదయం నుంచీ నష్టాల్లో కొనసాగింది. చివరికి 398 పాయింట్ల నష్టంతో ముగించింది. నిన్న అమెరికా మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. డౌజోన్స్ 4 పాయింట్ల లాభంతో ఫ్లాట్‌గా ముగియగా, ఎస్అండ్‌పీ సూచీ 13 పాయింట్లు , నాస్‌డాక్ 0.46 శాతం లాభపడ్డాయి. ఇటు, ఆసియా-పసిఫిక్ మార్కెట్లు ఇవాళ లాభాల్లో ట్రేడయ్యాయి. జపాన్ నిక్కీ 0.71 శాతం, హాంకాంగ్ హాంగెసెంగ్ 0.60 శాతం లాభంతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 72.73 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 85.72 వద్ద కొనసాగుతోంది. ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ ఏడు సెషన్ల ర్యాలీ తర్వాత ఇవాళ తిరోగమనం బాట పట్టాయి. టారిఫ్ విధానాలపై స్పష్టత లేకపోవడంతో పెట్టుబడిదారులు లాభాల బుకింగ్‌ను ఆశ్రయించారు. మార్కెట్లు ఉదయం ప్రారంభం కాగానే నిఫ్టీ 67.85 పాయింట్లు పెరిగి 23,736.50 కి చేరుకున్న తర్వాత కీలకమైన 23,600 మార్కు కంటే దిగువకు పడిపోయి 23,486 వద్ద స్థిరపడింది. ఇక, సెన్సెక్స్ విషయానికొస్తే, ఈ ఉదయం స్థిరంగా ప్రారంభమైన సెన్సెక్స్, ఇంట్రాడేలో 150.68 పాయింట్లు లాభపడి 78,167.87 గరిష్ట స్థాయిని తాకింది. అయితే, ఎంపిక చేసిన హెవీ వెయిట్ స్టాక్‌లలో అమ్మకాల ఒత్తిడి ఇండెక్స్‌ను 77,288.50 కనిష్ట స్థాయికి చేర్చాయి. వెనుకబడిన వాటిలో, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, సిప్లా, యాక్సిస్ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ వంటివి సూచీలపై ప్రభావం చూపాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## రాత్రి చపాతి తింటున్నారా?



**చపాతీలో ఉండే డైటరీ ఫైబర్ మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ప్రేగుల కదిలికలను కూడా మంచి ఉపయోగపడుతుంది. మరీ ముఖ్యంగా మల బద్ధకాన్ని తగ్గిస్తుంది. హై ఫైబర్ మన కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉండేలా చేస్తుంది.**

రాత్రిళ్లు చపాతి తింటున్నారా? అయితే ఇది మీకోసమే.. బరువు తగ్గాలనుకునే వాళ్లు.. ఆరోగ్యంగా ఉండాలనుకునే వాళ్లు తమ డైట్ నుంచి రైస్‌ను తీసేసి చపాతీ తింటూ ఉంటారు. కొంతమంది ప్రతీ రోజూ రాత్రి చపాతీ తింటూ ఉంటారు. రెండు లేదా మూడు చపాతీలు తిని భోజనాన్ని ముగిస్తుంటారు. ఇలా ప్రతీ రోజూ రాత్రి చపాతీ తినటం ఎంత వరకు మేలు?.. రాత్రి పూట చపాతీ తినటం లాభమా.. నష్టమా.. అంటే కచ్చితంగా లాభమే. నూటికి నూరు శాతం గోధుమలతో చేసిన చపాతీ తినటం వల్ల చాలా రకాల లాభాలు ఉన్నాయి.

జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది.. రాత్రిళ్లు మన జీర్ణ వ్యవస్థ చాలా బలహీనంగా పని చేస్తుంది. అలాంటి టైంలో దాన్ని ఫుల్ చేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అందుకే మితంగా మన శరీరానికి సరిపోయేంత చపాతీలను తింటే చాలా మేలు జరుగుతుంది. చపాతీలో ఉండే డైటరీ ఫైబర్ మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ప్రేగుల కదిలికలను కూడా మంచి ఉపయోగపడుతుంది. మరీ ముఖ్యంగా మల బద్ధకాన్ని తగ్గిస్తుంది. హై ఫైబర్ మన కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉండేలా చేస్తుంది. తద్వారా రాత్రిళ్లు మళ్లీ ఆహారం తినాలనే బాధ తప్పుతుంది. చపాతీలో ఉండే కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ అరగడానికి ఎక్కువ టైం తీసుకుంటాయి. మెల్లమెల్లగా శరీరానికి శక్తిని అందజేస్తాయి. రాత్రిళ్లు జీర్ణ వ్యవస్థపై తక్కువ ఒత్తిడి పడటం వల్ల నిద్ర చక్కగా పడుతుంది.

బ్లడ్ షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది.. చపాతిలో.. లో గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. అది మన రక్తంలోని చక్కెరల నిల్వలను అదుపులో ఉంచుతుంది. రాత్రిళ్లు రక్తంలో చక్కెర శాతం పెరగకుండా చూసుకుంటుంది. చపాతీ తినటం వల్ల గుండె ఆరోగ్యంగా కూడా ఉంటుంది. చపాతీల కారణంగా కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. దాని వల్ల గుండెకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. అలాగని ఇష్టం వచ్చినట్లు చపాతీలను తినటం కూడా సరికాదు.. వంద గ్రాముల రైస్‌లో ఉండే దానికంటే చపాతీలో ఎక్కువ క్యాలరీలు ఉంటాయి. అందుకని తక్కువ మొత్తంలో తీసుకుంటే మంచింది.

## వేసవిలో శరీరాన్ని కూల్‌గా ఉంచే టిప్స్..



వేసవి కాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. ఆరోగ్య పరిస్థితి పూర్తిగా తలకిందులవుతోంది. కరోనా వచ్చి వెళ్లిన తర్వాత.. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఈ విషయం అందరికి తెలిసిందే.వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. దీంతో డీ హైడ్రేషన్, అలసట, సన్ స్ట్రోక్ తదితర సమస్యలను చుట్టుముడతాయి. అలాంటి వేళ.. శరీరానికి చలువ చేసే ఆహారం, పానీయాలను తీసుకోవాల్సి ఉంటుందని ఆరోగ్య నిపుణులు కీలక సూచనలు చేస్తున్నారు. టి శాతం అధికంగా ఉండే పండ్లు.. పుచ్చకాయ, బత్తాయి, ద్రాక్ష వంటి ఆహార పదార్థాలు తీసుకోవాలి. ఇవి శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. పుచ్చకాయలో 92 శాతం నీరు ఉంటుంది. ద్రాక్ష కాయల్లో అధికంగా నీటితోపాటు విటమిన్ సీ ఉంటుంది. యాంటీఆక్సిడెంట్లను సైతం ఇవి అందిస్తాయి. ఇక బత్తాయి రసం శరీర ఉష్ణోగ్రతలను సమతుల్యంగా ఉంచడంలో సహాయ పడుతోంది. ఇక కూరగాయా విషయానికి వస్తే.. క్యారెట్, టమాటాలోపాటు దోసకాయలు తీసుకోవాలి. వీటిలో నీటి శాతంతోపాటు విటమిన్ సీ సైతం అధికంగా ఉంటుంది. వీటిని సలాడ్‌లగా చేసుకొని తీసుకొంటే.. ఆరోగ్యానికి మంచిది.

పెరుగు లేదా మజ్జిగ తీసుకోవాల్సి. పెరగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తోంది. అలాగే శరీరాన్ని సైతం చల్లబరస్తోంది. ఇక మజ్జిగలో ఉప్పు, జలకర్ర వేసుకొని తాగడం వల్ల..ఎండ వేడి తీవ్ర వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించుకోవచ్చు. ఆ క్రమంలో రోజుకు ఒక గ్లాస్ మజ్జిగ తీసుకోవడం వల్ల శరీరాన్ని కూల్ కూల్‌గా ఉంచుతోంది.

అలాగే కొబ్బరి నీళ్లు తీసుకోవచ్చు. వీటిలో ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలో నీటి సమతుల్యతను కాపాడుతోంది. ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. దీంతో శరీరం తాజాగా ఉంటుంది.బార్లీ, రాగి జావా వంటివి శరీరాన్ని చల్లబరుస్తాయి. రాగి జావాలో చిటికెడు పంచదార లేదా ఉప్పు కలిపి తాగితే శరీరంలోని వేడిని నియంత్రిస్తుంది. ఇవి శక్తిని తక్షణ శక్తిని ఇవ్వడంతో పాటు జీర్ణక్రియను సులభం చేస్తాయి.

వేసవి కాలం.. వీటిని తీసుకోక పోవడం ఉత్తమం..మసాలాలు, నూనెతో చేసిన ఆహారం, మద్యం వంటివి తీసుకోకూడదు. ఎందుకంటే ఆయా ఆహార పదార్థాలు శరీరంలో వేడిని పెంచుతాయి. అందువల్ల వీటిని సాధ్యమైనంత దూరంగా ఉండాలి. అలాగే వేసవిలో కాటన్ దుస్తులు వాడుతూ.. తేలికగా జీర్ణమయ్యే అహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు. వేసవిలో రోజుకు రెండు నుంచి మూడు లీటర్ల నీటిని తీసుకోవడం వల్ల శరీరంలోని వేడిని దూరం చేస్తుంది.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి






జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)ఏప్రిల్ 03: బీఆర్ఎస్ టికెట్ పై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి తన సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్ లో చేరి అటు బీఆర్ఎస్ నాయులు, కార్యకర్తలను..ఇటు నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని, కడియంకు కర్రు కాల్చి వాత పెట్టడానికి స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని నిడిగొండ శివారులో ఉన్న బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన బీఆర్ఎస్. రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అధ్యక్షత వహించగా, పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పోషించిన పాత్ర కీలకమని, తెలంగాణ అభివృద్ధిలో భాగంగా రైతుల కోసం సాగునీటి ప్రాజెక్టులు, విద్యాభివృద్ధి కోసం గురుకుల పాఠశాలలు, మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కడియం శ్రీహరి రూ.800 కోట్లు మంజూరు చేయించానని చెప్పు కోవడం పచ్చి అబద్ధమని, ఎనిమిది రూపాయల నిధులుకు డా తీసుకరాని దద్దమ్మ కడియం శ్రీహరి అని, నియోజక అభివృద్ధి మొత్తం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్న విషయాన్ని ప్రజలు ఎన్నటికి మరచిపోలేరని అన్నారు. ఈ నెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం నుండి 30 వేల మందికి తగ్గకుండా ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు చెవెల్లి సంపత్, వై.కుమార్ గౌడ్, మనోజ్ రెడ్డి, బాల్దె సిద్దులు, ఆకుల కుమార్, మారపాక రవి. గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, ఎడవెల్లి కృష్ణా రెడ్డి, ముసిపట్ల విజయ్, గూడ కిరణ్ కుమార్, తిప్పారపు బాబురావు, పరుశరాములు, బొంగు అయిలయ్య, గైని శ్రీనివాస్, మహమ్మద్ రంజాన్, తిప్పారపు మమత, రమ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 3/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డినియోజకవర్గంలోని సదా శివనగర్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం ప థకాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ గురు వారం ప్రారంభించి లబ్ధిదారులకు స్వయం గా బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షే మ పథకాల ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణా లను మెరుగుపరిచేలా చేయడమేనని అ న్నారు ఈపథకం ద్వారా అర్హత గల కుటుం బాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని పేర్కొ న్నారుఅందరిసహకారంతోఈకార్యక్రమాన్నిసజావుగాఅమలుచేస్తామనిబియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తా వులేకుండా అధికారులు చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు ఈ కా ర్యక్రమంలోఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యక ర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు

# బ్రాహ్మణ దురాహంకారాన్ని ధిక్కరించిన బహుజన చక్రవర్తి శివాజీ

- చత్రపతి శివాజీ పౌరుషాన్ని, సాహూ మహారాజ్ సమతా స్ఫూర్తిని మనమంతా అందిపుచ్చుకోవాలి
- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం నేమ్స్ చత్రపతి శివాజీ మహారాజ్ శూద్ర ఆత్మాభిమానానికి నిదర్శనమని సమతా సైనిక దళలు రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు అన్నారు. గురువారం సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ 345 వ వర్ధంతి కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం ప్రమీల - నగేష్ లు హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహారాష్ట్ర లో వెనుకబడిన జాతిలో శివాజీ 1630 ఫిబ్రవరి 19 న జన్మించారన్నారు. శివాజీ తల్లి జిజియా బాయి పర్యవేక్షణలో గొప్ప వీరునిగా ఎదిగి పీష్వా చిత్ పవన్ బ్రాహ్మణులను ఎదిరించి బీజాపూర్ సుల్తాన్ ని ఓడించారన్నారు, రాయ్ ఘడ్ ను రాజధాని గా చేసుకుని శివాజీ స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని కొల్పారని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ లోతైన వాస్తవిక చారిత్రక పరిశోధన ,అధ్యయనం వలన మహాత్మా జోతిరావు పూలే, శివాజీల అసలైన చరిత్ర మనకు లభించిందన్నారు. బ్రాహ్మణ అహమాతలు ,అమానవీయ అధర్మానికి వ్యతిరేకంగా మహాత్మా జోతిరావు పూలే చేసిన పోరాటం, అతని చరిత్రను మరుగున పరిచేసినప్పటికీ బాబాసాహెబ్ అంబేద్కర్ వెలికితీసి పూలేను తన గురువుగా ప్రకటించుకుని పూలే నడిపిన పోరాటాన్ని కొనసాగించాలని తెలిపారు. ఛత్రపతి శివాజీ పీష్వా బ్రాహ్మణుల యొక్క దుర్మార్గాన్ని ఎదిరించిన గొప్ప శూద్ర చక్రవర్తివని. అలాంటి గొప్ప వీరుని చరిత్రను ఆయన సమాధిని వెలుగులోకి తీసుకుని వచ్చిన మహాత్మా జోతిరావు పూలే 1869 లో పవాడా ఛందస్సు లో శివాజీ చరిత్ర ను కావ్యంగా రచించారని తెలిపారు.

ప్రతి సంవత్సరం మహారాష్ట్ర లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఘనంగా జరుపుతారని అన్నారు. 1927 సంవత్సరం నాటికి శివాజీ పుట్టి 300 సంవత్సరాలు అయిన సందర్భంగా త్రిశత జయంతి ఉత్సవాలు జరిగాయన్నారు. మహారాష్ట్ర లోని కొలబా జిల్లాలోని బడ్లాపూర్ అనే చిన్న పట్టణంలో శివాజీ జయంతి వేడుకల్లో డా. అంబేద్కర్ పాల్గొని ప్రసంగించినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ శివాజీ స్వతంత్ర సామ్రాజ్యాన్ని ఎలా ఏర్పాటు చేసినదీ, ఆయన ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి వివరించారని తెలిపారు. .పీష్యా బ్రాహ్మణుల కులతత్వంతోశివాజీ మహారాజ్ 1680 ఏప్రిల్ 3 న హత్యగావించబడి మహారాష్ట్ర సామ్రాజ్యం బలైపోయినదని అంబేద్కర్ చెప్పారని తెలిపారు

ఛత్రపతి శివాజీ మహారాజ్ మహారాష్ట్ర లో పాలకుడు అవడానికి నాడు మనుస్మృతి ఒప్పుకోలేదనీ. శివాజీ శూద్రుడైన కారణంగా అతణ్ణి అవమానించారని, .హిందూ మతంలో అసమానతలు . కులవివక్ష , అంటరానితనం, సమానత్వపు విలువలు లేవు అన్నది అందరికీ విదితమే తెలిపారు. నేడు హిందూ మతం పేరుతో కొంతమంది కుట్రలు చేస్తూ ఎస్సీ, ఎస్టీ ,బిసీలలో ద్వేషాన్ని, అవాస్తవాలను నూరిపోస్తున్నారు. ఛత్రపతి శివాజీ మహారాజును బ్రాహ్మణులే హత్య చేశారని తెలుసుకొన్న శంభాజీ మహారాజ్ , హత్యచేసిన హంతక బ్రాహ్మణులను ఏనుగు కాళ్ల కింద తొక్కించి ప్రతీకారం తెచ్చుకున్న విషయాన్ని. ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. అందుకే ఎస్సీ ఎస్టీ బీసీలు అంతా అసలైన చరిత్ర ను తెలుసుకోవాలన్నారు.

శివాజీ హిందూరాజ్య స్థాపన కోసం పోరాటం చేయలేదనీ ఆయన సమానత్వపు విలువలు కోసం పనిచేసిన వ్యక్తి అని, ఆయన మతం కోసం ప్రాకులాడలేదనీ .ఆయన జనం కోసం, జనం సంక్షేమం కోసం తపించిన శూద్ర రాజు అని .అన్ని మతాల పట్ల గౌరవంతో సహనంతో మానవతా విలువలు పాటించిన గొప్ప రాజు శివాజీ అని మరువరాదని తెలిపారు. నాటి నుండి నేటి వరకు సమసమాజ నిర్మాణం కోసం త్యాగం చేసిన మహనీయులందరినీ పూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు కుమ్మరి యువరాజ్, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్ , జిమ్మిడి శాంతి కుమార్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్ ,గూడూరు లవన్ కుమార్, నాసా సునీత , తదితరులు పాల్గొన్నారు .

# ఎల్ఆర్ఎస్ గడువు పెంచడం హర్షనీయం ..

- సామన్యులకు ఊరట కల్పించిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే విజయరమణారావు కు ధన్యవాదాలు
- రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఏజెంట్ వ్యవస్త కీలకం
- రియల్ ఎస్టేట్ ఎజెంట్ ల సంఘం జిలా అధ్యక్షుడు ఎరుకల రమేష్



పెద్దపల్లి రూరల్ మార్చి 3 అక్షరం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం అంటె పేదల పక్షపాతి అని మరో సారి రుజువు అయిందని పెద్దపల్లి జిల్లా రియల్ ఎస్టేట్ ఎజెంట్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల రమేష్ తెలిపారు %వా=వా% సర్వర్ ఇబ్బందుల వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని %వా=వా% గడువు పెంచాలని తాము చేసిన విజ్ఞప్తి కి స్పందించి మరో నెల రోజుల పాటు గడువు ను పెంచడం హర్షనీయమని ఇందుకు గానూ ప్రభుత్వానికి స్తానిక %మీావా% విజయ రమణారావు కు తమ సంఘం మరియు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎరుకల రమేష్ తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగానికి సంబందించి ఎజెంట్ల పాత్ర కీలకంగా పనిచేస్తుందని కోనుగోలుదారు మరియు అమ్మకము దారులకు సంబందించిన విషయంలో ఎజెంట్ ల వ్యవస్థ కీలకమని అయితే కొందరు ఎజెంట్ల వ్యవస్థ పై తప్పుడు కథనాలు రాసి ఎజెంట్ల వ్యవస్థ ను అవమాన పరచడం జరుగుతుందని ప్రజలకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మధ్య మంచి చెడు వివరించి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కీలక భుమిక పోషిస్తున్న ఎజెంట్ల వ్యవస్థ పై బురదచల్లడం ఇప్పటి కైనా మానుకోవాలని ఆయన హెచ్చరించారు .

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం..

- తెలంగాణ రాష్ట్ర తెల్ల రేషన్ కార్డుల లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ ప్రజా ప్రభుత్వ నిర్ణయం పేదలకు వరం.
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 3 అక్షరం న్యూస్

పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండల కేంద్రంలో మండలంలోని కొలనూరు, పెద్దపల్లి మండలంలోని చీకురాయి అలాగే సుల్తానాబాద్ పట్టణంలోని, పాత బజార్ పాత శివాలయం, పూసలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక అధికారులతో,నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వంటి వాగ్దానం ప్రకారం తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం లబ్ధిదారులందరికీ అందజేయడం జరుగుతుంది. శ్రీమంతులే కాదు పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలని సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ సర్కార్ సన్న బియ్యం పంపిణీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది. ప్రతి పేదవాని కడుపు నిండాలి ప్రతి రోజు పండగ కావాలనేది ప్రజా ప్రభుత్వ లక్ష్యమని దేశంలోనే మొట్టమొదటి సారిగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఎం ఆర్ ఓ,లు జిల్లా గ్రంథాలయం చర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్లు,మినిపల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి, కదర్ల శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, డైరక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, శ్రీగరి శ్రీనివాస్, అల్లా సుమన్ రెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు,బండారు రామూర్తి,బిరుదు సమతా కృష్ణ, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 03: తెలంగాణ తొలి దశ ఉద్యమంలో అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని మండలంలో కురుమ సంఘం నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనం ముందు ఆయన చిత్రపటానికి కురుమ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు గొరిగె రవి, మాళ్ల యాకయ్య, పేర్నె రవి, మరాటి జంపయ్య, పేర్నె వీరస్వామి, ద్యావర మహేందర్, వెంకటేష్, అనిల్, కుమార్, కొలుపుల రాజు, శ్రీశైలం, యాదగిరి, నర్సయ్య, వీరయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# హద్దుల్లో ఉంటూ..పాలన సాగించాలి!

ఏప్రిల్ 3 అక్షరం న్యూస్

ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి పోయింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు అనుకూలమైన పనులు నెరవేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. అన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఏం తీర్పు రాబోతోందో అన్నది సర్వత్రా ఉత్కంఠగా ఉంది. గతంలో ఉన్నట్లుగానే చట్టాలు ఉన్నాయని, కొత్తగా ఉప ఎన్నికలు రావడానికి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యలు చేశారు. దీనిపైనా సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సిఎంకు నియంత్రణ లేదా అని ప్రశ్నించింది. అంటే నేతలు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఇకపోతే బిసి రిజర్వేషన్లపై ఢిల్లీ వేదికగా మొత్తం ప్రభుత్వమే తరలి వెళ్లి ధర్నా చేసింది. సిఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ పరివారం వెళ్లింది. నిజానికి ఇదంతా ఓ పద్ధతి ప్రకారం జరగాల్సిన వ్యవహారం. రాజ్యాంగ విలువలు, నిబంధనలతో కూడుకున్న విషయం. దీనిపై తేల్చండి అంటూ..ఢిల్లీకి వెళ్లారు. ధర్మయుద్ధం అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన,ఇస్తున్న హామీలకు కేంద్రాన్ని బాధ్యులుగా చేసి విమర్శలు చేయడం సరికాదు. ఇకపోతే హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అక్కడ పరిశ్రమలు, ఐటి సంస్థలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరి కొత్తగా ఇప్పుడు వివాదంలోకి వచ్చిన 400 ఎకరాల్లో ఐటి పార్కులు అభివృద్ధి చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఓ వైపు ఆందోళనలు జరుగు తున్నా, సుప్రీం విచారణ చేస్తున్నా ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. నిజానికి ఈ 400 ఎకరాలను అర్జంటుగా అమ్మి డబ్బులు చేసుకోవాలన్న ఆత్రుత పాలకుల్లో ఉంది. ఇకపోతే బిఆర్ఎస్ నేతలు గత పాపాలను వదిలి కొత్తగా కాంగ్రెస్ మాత్రమే పాపాలు చేస్తున్నదన్న రీతిలో తెగ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దీంతో తమ పాపాల తాలూకు వాసనలు రాకుండా చూసుకోవాలన్న పనిలో పడ్డారు. అందుకే విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టుల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. వారి పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శలు వచ్చాయి. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు. ఈ క్రమంలో గతంలో, ఇప్పుడు అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజలే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ.. ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి అసలుసిసలు కృషి చేయాలి. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చుకోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. ఉచిత పథకాలకు పాతరేయాలి. సన్న బియ్యం ఇస్తున్నామని చంకలు గుద్దుకోకుండా..అర్హులకు అదీ ధరలు పెంచి ఇవ్వాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు కూడా నిజాలు గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండదు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప మున్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా అన్నది పనుల్లో చూపాలి.

ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. సిఎం రేవంత్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. బిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టడమే పాలన కాదు. పనులు కూడా చేస్తూ పోవాలని గుర్తించాలి. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని గుర్తించాలి. చంద్రబాబు ప్రజల సంక్షేమం కోరి ముందుకు అడుగేస్తున్నారు. పెండింగ్ పనుల్లో వేగం పెంచారు. ఇచ్చినహామీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టారు. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.వేగంగా సమస్యల పరిష్కారానికి చర్యలకు పూనుకుంటున్నారు. ఈ క్రమంలో వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి.

# పర్యావరణ విధ్వంసం మానాలి

### ప్రకృతి వైపరీత్యాలతో అతలాకుతలం




న్యూఢిల్లీ,ఏప్రిల్3( అక్షరం న్యూస్)

పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం,ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్లాస్టిక్ వాడకం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. దీంతో కాలువలు, నదులు, సముద్రాలు మురికి కూపాలుగా మారాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు ఏటేటా నమోదవుతున్నాయి. దేశంలో భానుడు భగ్గు మంటున్నాడు. పచ్చదనానికి ప్రాధాన్యం లేకుండా పోయింది. ఏటా మే వచ్చిందంటే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. ఏటేటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పలేదు. సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దు కోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. వర్షాలు కురిసిన ప్రతిసారీ కృష్ణా,గోదావరి జలాలు మళ్లీ సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఉత్తరాదిలో వరదలు ముంచెత్తుతున్నాయి. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగిపోతున్నాయి. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోతోంది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేశాయి. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. దీనిని అధిగమించే ప్రణాళికలు చేయాలి. పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి.

# వెట్టి చాకిరిలో ప్రైవేట్ టీచర్లు

### సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

హైదరాబాద్,ఏప్రిల్3 అక్షరం న్యూస్)

: ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్లు కోరుతున్నారు. ఇప్పుటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదలయ్యింది. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యంచేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అంటున్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేలరూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుం టున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేకసందర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యాయులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యలపై ఆయన సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు.

# హెచ్ సీ యూ భూముల అమ్మకాని వెంటనే ఆపాలి

- యూనివర్సిటీ విద్యార్థుల అరెస్టును ఖండిస్తున్నాంలి
- రామగుండం జనసేన పార్టీ నాయకులు మోతే రవికాంత్ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో నిరసన




జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఏప్రిల్ 3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టును తీవ్రంగా కండిస్తు జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా యువజన కార్యనిర్వాక కార్యదర్శి మంథని శ్రావణ్ గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిరసన తెలియజేశారు. మంథని శ్రావణ్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు వేలం వెయకుండా ఆపాలని పచ్చని ప్రకృతిని కాపాడాలని విద్యార్థులు కోరుతుంటే ప్రభుత్వం ఆ భూములను వేలం వేయాలని చూడడం విడ్డూరంగా ఉందన్నారు పచ్చని ప్రకృతి జీవరాశులు పక్షులతో నిత్యం కిటకిట లాడే హెచ్ సి యూ భూములు అమ్ముకోవడం నిలిపి వేయాలన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు యూనివర్సిటీ భూములను వేలం వేయవద్దని నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై లాఠీ చాట్ చేయడం సరికాదన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములు అమ్ముతుంటే వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అదే బాటలు నడుస్తున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో మోతే రవికాంత్ , శెట్టి రాజశేఖర్, అశ్విత్ గౌడ్, మధు, దయాకర్, రాము , తదితరులు పాల్గొన్నారు

# సోనియాగాంధీ ని కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 03:

సీపీపీ చైర్ పర్సన్ సోనియాగాంధీ ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గురువారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా సోనియా గాంధీకి ఎంపీ డా. కడియం కావ్య వరంగల్ నగర ప్రగతి పై చర్చించారు

# ఉచిత కంటి వైద్య పరీక్షలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 3/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో అం ధత్వ నివారణ సంస్థ లయన్స్ ఐ హాస్పిట ల్ బాన్సువాడ ఆధ్వర్యంలో గురువారం ఉ చిత కంటిపరీక్షలనునిర్వహించారు ఈ సం దర్భంగా 47మందికి వైద్య పరీక్షలు చేశారు ఇందులో తొమ్మిది మందికి మోతిబిందు ఉ న్నట్లు గుర్తించిఆపరేషన్లకు లయన్స్ హాస్పి టల్ బాన్సువాడకు పంపించారు21 మంది కి దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు ఇద్దరికీ హైదరాబాదులోని సరోజినిదేవి కంటి ఆసు పత్రికి పంపించారు ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య సహాయ అధికారి బి హరికిషన్ రావు ఆసుపత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహా న్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# చిత్రోదయం

## రాహుకేతు పూజలో పాల్గొన్న పూజాహెగ్డే



శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం. అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది. దీంతో తాజాగా ఈ అమ్మడు తన కెరీర్ కోసం ప్రత్యేక పూజలో పాల్గొంటుంది. తాజాగా ఇవాళ పూజా హెగ్డే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్ని స్వామి, అమ్మవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు శేష వస్త్రం తో సత్కరించి, వేద ఆశీర్వచనాలు... తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

## ఆహాలో హోంటౌన్ వెబ్ సీరిస్

**పాతరోజులు గుర్తుకు వచ్చాయన్న రాజీవ్ కనకాల**




రాజీవ్ కనకాల, ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'హోం టౌన్' మనసుని హత్తుకునే కుటుంబ కథతో రూపొందింది. ఈ సిరీస్‌కు శ్రీకాంత్ దర్శకత్వం వహించారు. ఆహా వేదికగా శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా సిరీస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సిరీస్ చూసిన తర్వాత ప్రేక్షకులకు చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తాయన్నారు.

మేము కూడా ఇప్పుడే ఈ సిరీస్‌ను పూర్తిగా చూశాం. కొన్ని ఎపిసోడ్స్ చూస్తుంటే 35 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయాను. నా చిన్ననాటి లవ్‌స్టోరీలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తుకువస్తున్నాయి. నటీనటులందరూ చక్కగా యాక్ట్ చేశారు. శ్రీకాంత్ దీనిని ఎంతో హృద్యంగా రూపొందించారు. మాతోపాటు- సిరీస్ చూసిన వారి రియాక్షన్స్ చూసి ఆనందంగా అనిపించింది. సిరీస్‌ను రూపొందించడంలో నిర్మాత మాకెంతో సపోర్ట్‌గా నిలిచారని రాజీవ్ తెలిపారు. అనంతరం నిర్మాత నవీన్ మాట్లాడుతూ.. తర్వాత సంస్థ నుంచి వస్తోన్న వెబ్ సిరీస్ ఇది. అందులో యాక్ట్ చేసిన ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్‌లో స్టార్స్ అయ్యారు. అదే ఇప్పుడు రిపీట్ కావాలని కోరుకుంటు-న్నా. ఈ సిరీస్‌లో రాజీవ్ గారి పాత్ర.. మొదటి నుంచి లాస్ట్ వరకూ ఉంటుంది. ఆ సిరీస్‌కు ఎంతటి పాపులారిటీ వచ్చిందో ఈ సిరీస్‌కూ వస్తుందని భావిస్తున్నా అని అన్నారు.

# హిట్-3లో కార్తీ ఎంట్రెన్స్




అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండగా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. 'హిట్ 3' క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది 'హిట్ 4' కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. -క్రై-మ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఆ మధ్య రిలీజ్ చేసిన హిట్ 3 -ట్రైలర్ విశేషంగా ఆకట్టు-కుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్టైనర్ గా వచ్చిన హిట్ 3 -ట్రైలర్ అందరిని ఆశ్చర్యపరించింది. నేచురల్ స్టార్ కాస్త మోస్ట్ వైలెంట్ స్టార్ గా మారాడనే కామెంట్స్ వినిపించాయి. ఈ సినిమాలో నాని తో పాటి మరొక స్టార్ హీరో కూడా నటిస్తున్నాడట. కోలీవుడ్ స్టార్ హీరో అయిన కార్తీకి టాలీవుడ్ లో మంచి మార్కెట్ ఉంది. ఈ స్టార్ హీరో సినిమాలు తమిళ్ తో పాటు తెలుగులోను మంచి కలెక్షన్స్ రాబడతాయి. కాగా సర్దార్, వా వాతియార్ వంటి సినిమాలో పోలీస్ రోల్ లో అదరగొట్టిన కార్తీ ఇప్పుడు హిట్ 3 లో ఓ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. త్వరాలోనే అందుకు సంబంధించి త్వరలోనే అధికారకే ప్రకటన రానుంది. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాను వరల్డ్ వైడ్ గా మే 9 న రిలీజ్.కానుంది

# స్పిరిట్‌లో రామ్‌గోపాల్ వర్మ ?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే భారీ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా ? అని ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. అయితే రీసెంట్ గా ఉగాది పండుగా వేడుకలలో పాల్గోన్న సందీప్ మాట్లాడుతూ.. ప్రభాస్ స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు- ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. ఇదిలా ఉంటే ఈ మూవీలో స్పెషల్ క్యారెక్టర్ చేయబోతున్నారనే వార్తలపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. వర్మ ఇంతకు ముందు ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో స్పెషల్ క్యామియో చేసిన సంగతి తెలిసిందే. చీఫ్ చింటు అనే స్ట్రీట్ ఫుడ్ వ్యాపారిగా ఆయన ఈ మూవీలో కనిపించాడు. ఆయన కనిపించిన సీన్స్ కొద్దిసేపే అయిన థియటర్లో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సందీప్ రెడ్డి తీస్తున్న 'స్పిరిట్' సినిమాలోనూ ఆర్జీవీ నటిస్తారని టాక్ నడిచింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వర్మ.. ప్రభాస్ తో మరోసారి కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పై క్లారిటీ- ఇచ్చాడు.. ' 'స్పిరిట్' సినిమాలో నేను ఓ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాననే వార్త చాలా రోజులుగా వింటు-న్నాను. కానీ ఇందులో ఏమాత్రం నిజం లేదు. ఎందుకంటే అసలు నేను సందీప్ వంగాని ఎప్పుడూ అడగలేదు. దాని గురించి నాకు ఏమీ తెలియదు. నాకు అశ్వినీ దత్, ప్రభాస్ తెలుసు. సరదాగా 'కల్కి' లో చేయమని అడిగారు.. చేశాను అంతే. దాని కోసం పెద్దగా ఆలోచించి చేసిందేమీ లేదు. కానీ 'కల్కి' సినిమాలో నా పాత్రకి జనాల నుంచి వచ్చిన రియాక్షన్ చూసి సర్ప్రైజ్ అయ్యాను' అని క్లారిటీ- ఇచ్చారు వర్మ.

## మీరు జర్నలిస్టులా.. స్క్రిప్ట్ రైటర్లా?

### ఓ మీడియా ప్రతినిధిపై సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం

ఓ మీడియా ప్రతినిధిపై టీమిండియా టీ20 కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'మీరు జర్నలిస్టులా.. స్క్రిప్ట్ రైటర్లా'అని మండిపడ్డాడు. తనపై తప్పుడు కథనాలను ప్రచురించారని సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశాడు.టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టును వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. వచ్చే సీజన్ నుంచి అతను గోవాకు ప్రాతినిథ్యం వహించనున్నాడు. ఈ విషయాన్ని జైస్వాల్ కూడా అంగీకరించాడు. గోవా జట్టు కెప్టెన్సీ ఆఫర్ ఇవ్వడంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తాను ఎంతో రుణపడి ఉంటానని కూడా చెప్పాడు. జాతీయ జట్టు తరఫున మ్యాచ్‌లు లేనప్పుడు గోవా తరఫున దేశవాళీ మ్యాచ్‌లు ఆడుతానని తెలిపాడు. అయితే యశస్వి జైస్వాల్‌తో పాటు ముంబై జట్టులోని ఇతర ఆటగాళ్లతో కూడా గోవా క్రికెట్ అసోసియేషన్ టచ్‌లో ఉందని ఓ మీడియా కథనాన్ని ప్రచురించింది. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ముంబై జట్టును వీడేందుకు సిద్ధమయ్యాడని పేర్కొంది. ఈ కథనంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సూర్యకుమార్ యాదవ్.. అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్‌ను షేర్ చేస్తూ సదరు జర్నలిస్ట్‌పై మండిపడ్డాడు. కామెడీ సినిమాలు చూడటం మానేసి ఇలాంటి వార్తలు చదవడం మొదలుపెడుతానని సెటైర్లు పేల్చాడు.'నువ్వు స్క్రిప్ట్ రైటరా? జర్నలిస్ట్‌వా..? ఇక నుంచి నవ్వుకోవాలంటే కామెడీ సినిమాలు చూడటం మానేసి ఈ ఆర్టికల్స్ చదవడం మొదలుపెట్టాలి. ఇదో చెత్త కథనం' అని సూర్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశాడు. సూర్య విమర్శలతో సదరు మీడియా సంస్థ ఈ ఆర్టికల్‌ను అప్‌డేట్ చేసింది. సూర్యకుమార్ యాదవ్ ఈ వార్తలను ఇంకా ధృవీకరించలేదని పేర్కొంది.



# క్రీడోదయం

## సిద్దార్థ్....భాస్కర్ మధ్య గ్యాప్

**అదంతా సినిమాలో మామూలే అని వివరణ**

సిద్ధార్థ్ జొన్నలగడ్డ హీరోగా నటిస్తూ, బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్' అనే సినిమా రూపొందింది. ఈ నెల 10న విడుదల కానున్న ఈ చిత్రం చిత్రీకరణ సమయంలో వీరిద్దరి మధ్య గ్యాప్ పెరిగిందని, సిద్ధార్థ్, దర్శకత్వంలోనూ ఆసక్తి చూపిస్తూ సృజనాత్మక పనుల్లో ఎక్కువగా పాల్గొంటున్నాడని, ఇది భాస్కర్‌కు అసంతృప్తి కలిగించిందని, ఒక పాటను భాస్కర్ లేకుండా చిత్రీకరించారని సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వ్యాపించాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో సిద్ధార్థ్ మరియు భాస్కర్ ఈ అంశంపై స్పష్టత ఇచ్చేందుకు ప్రయత్నించారు. సినిమా అనేది టీం వర్క్ తో కూడిన ప్రక్రియ, అందరూ చిత్రం కోసం శ్రమిస్తారు, తమ డిస్కషన్ గదిలోకి వెళ్తే అది ఒక యుద్ధ రంగంలా అనిపిస్తుందని, సినిమా కోసం తాము వాదించుకుంటాం, తిట్టుకుంటాం కొట్టుకునేదాకా వెళ్తాము, కానీ ఆ గది నుంచి బయటకు వచ్చిన తర్వాత అన్నీ మర్చిపోతామని భాస్కర్ అన్నారు. సిద్ధార్థ్‌కు అన్ని విషయాలపై లోతైన అవగాహన ఉందని, అది సినిమాకు ఒక బలంగా మారుతుందని, ఒక సన్నివేశాన్ని అతనికి అప్పగించి నిశ్చింతగా ఉండవచ్చని, కెమెరా వద్ద 'రోలింగ్..కట్' అని చెప్పడమే సరిపోతుందని భాస్కర్ అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ్ కూడా గండిపేట వద్ద ఒక పాటను దర్శకుడు లేకుండా తీశామని, అయితే ఆ సమయంలో భాస్కర్ ఎడిటింగ్ పనుల్లో నిమగ్నమై ఉన్నారని అన్నారు, 'మీరు ఏసీ గదిలో పని చేయండి, మేము ఎండలో కష్టపడతాం' అని ఇద్దరూ సరదాగా మాట్లాడుకున్నామని, భాస్కర్‌కు తెలియకుండా లేదా ఆయన అనుమతి లేకుండా సాంగ్ షూట్ ఎలా సాధ్యమవుతుందని సిద్దూ జొన్నలగడ్డ మీడియాను ప్రశ్నించారు.

## ప్రత్యర్థిని గట్టిగా దెబ్బకొట్టిన సిరాజ్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును తమ సొంత గడ్డపై గుజరాత్ టైటాన్స్? చిత్తుగా ఓడించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్?లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. గుజరాత్? బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్రత్యర్థిని గట్టిగా దెబ్బకొట్టాడు. మూడు వికెట్లతో సత్తా చాటి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'?గా ఎంపికయ్యాడు. అయితే సిరాజ్ గత సీజన్ వరకూ ఆర్సీబీతోనే కలిసి ఆడాడు. ఇదే చిన్నస్వామి మైదానంలోనే ప్రాక్టీస్‌తో పాటు వికెట్లు కూడా తీశాడు. ఇప్పుడు వాళ్లకే ప్రత్యర్థిగా బరిలోకి దిగి తన ఫైర్ చూపించాడు. మూడో ఓవర్?లోనే యంగ్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (4)ను క్లీన్ బౌల్డ్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. ఆ తర్వాత డేంజర్ బ్యాటర్ ఫిల్ సాల్ట్? లివింగ్ స్టోన్?ను పెవిలియన్ చేర్చి ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. సిరాజ్ దెబ్బకు ఆర్సీబీ మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఇలా గుజరాత్ విజయంలో సిరాజ్ కీలక పాత్ర పోషించాడు. ఆర్సీబీతో ఉన్న అనుబంధాన్ని సిరాజ్ గుర్తుచేసుకున్నాడు. 'నేను ఇక్కడ ఏడేళ్లు ఆడాను. నా జెర్సీ రెడ్ నుంచి బ్లూ కి మారిపోయింది. ఇక్కడికి వచ్చాక కాస్త ఎమోషనల్ అయ్యాను. కానీ, బౌలింగ్ చేస్తున్నప్పుడు ఇవేవీ ఆలోచించను. నేను రొనాల్డో ఫ్యాన్?. అందుకే వికెట్ తీసిన సమయంలో అలా సెలబ్రేట్ చేసుకుంటున్నా. ఇంటర్నేషనల్ క్రికెట్?కు బ్రేక్ వచ్చినప్పుడు నా తప్పులు తెలుసుకున్నా. ఫిట్‌నెస్‌పై వర్కౌట్ చేశా' అని సిరాజ్ పేర్కొన్నాడు.

## వైరల్‌గా మారిన శుభ్‌మన్ గిల్ పోస్ట్

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై గుజరాత్ టైటాన్స్? ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన మ్యాచ్? లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఆర్సీబీ నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. అయితే మ్యాచ్ అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్?మన్ గిల్ షేర్ చేసిన పోస్ట్ వైరల్?గా మారింది. ఇది విరాట్ కోహ్లీకి కౌంటర్ ఇస్తున్నట్లుగా ఉందంటూ నెటిజన్లు అభిప్రాయదుతున్నారు. 170 పరుగుల ఛేదనను గుజరాత్ దీటుగానే ఆరంభించింది. కానీ, అంతలోనే? 4.4 ఓవర్ వద్ద తొలి వికెట్ కోల్పోయింది. భువనేశ్వర్ కుమార్ బౌలింగ్?లో ఓపెనర్ గిల్ (14 పరుగులు) క్యాచౌట్?గా పెవిలియన్ చేరాడు. అయితే గిల్ ఔటైనప్పుడు విరాట్ కోహ్లీ గట్టిగా అరుస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ సమయంలో ప్రేక్షకుల అరుపులతో స్టేడియం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మీటర్?పై శబ్దం 126 డెలిబుల్స్?గా? నమోదైంది. అయితే తాను ఔటైన సందర్భంలో ప్రత్యర్థి జట్టు అతిగా సంబరాలు చేసుకోవడంపైనే గిల్? కౌంటర్ ఇచ్చాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.'ఈ గ్రౌండ్?లో ఆర్సీబీని 170 పరుగుల్లోపే కట్టడి చేయడం బాగుంది. పిచ్ కూడా ఒక్కోసారి ఒక్కోలా స్పందిస్తుంటుంది. ఇక్కడ 250ం స్కోర్ చేసే ఛాన్స్ కూడా అయితే త్వరగా వికెట్లు తీస్తేనే ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు వీలుంటుంది. తొలి 8 ఓవర్లలో ఫాస్ట్ బౌలర్లకు మంచి ఆరంభం దక్కింది. త్వరగా ఆర్సీబీ వికెట్లు తీస్తేనే మ్యాచ్‌పై పట్టు దొరుకుతుందని భావించాం. మా బౌలర్లు కూడా అలాగే శ్రమించారు. పిచ్‌ను బట్టి మా బ్యాటింగ్‌లో మార్పులు చేసుకున్నాం' అని మ్యాత్ తర్వాత గిల్ పేర్కొన్నాడు.తాజా మ్యాచ్?తో గుజరాత్?కు రెండో విజయం సాధించింది. ప్రస్తుతం 4 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు మూడింట్లో రెండు మ్యాచ్?ల్లో గెలుపుతో ఆర్సీబీ ఖాతాలో కూడా 4 పాయింట్లు ఉన్నాయి. మెరుగైన రన్?రేట్ కారణంగా ఆర్సీబీ మూడో స్థానంలో ఉంది.

# అత్యధిక వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువీ

ఐపీఎల్ 2025లో జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో, భారత అనుభవజ్ఞులైన పేసర్ భువనేశ్వర్ కుమార్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువి మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో, తొలుత బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జట్టు 169 పరుగులు చేసింది. అనంతరం గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ ప్రారంభించగా, భువనేశ్వర్ కుమార్ తన స్వింగ్ బౌలింగ్‌తో మొదటి బ్లోనే ఇచ్చాడు. పవర్‌ప్లేలో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను అవుట్ చేసి, జట్టుకు కీలకమైన ముందంజ అందించాడు.ఐదో ఓవర్ నాలుగో బంతికి గిల్ భారీ షాట్ ఆడాలని ప్రయత్నించాడు. అయితే, బాల్ మిస్టైమ్ అవ్వడంతో లియామ్ లివింగ్‌స్టోన్ అద్భుతమైన క్యాచ్ పట్టి అతన్ని పెవిలియన్‌కు పంపాడు.ఈ వికెట్‌తో, భువనేశ్వర్ ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో డ్వేన్ బ్రావో రికార్డును సమం చేశాడు. ఇప్పుడు భువనేశ్వర్ కుమార్ 183 వికెట్లతో బ్రావో సరసన చేరాడు. భువనేశ్వర్ తక్కువ మ్యాచ్‌ల్లోనే ఈ ఘనత సాధించడంతో ఇది మరింత ప్రత్యేకంగా మారింది. అతడు 178 ఇన్నింగ్స్‌ల్లో 183 వికెట్లు తీసి, 158 ఇన్నింగ్స్‌ల్లో 183 వికెట్లు తీసిన బ్రావోతో సమంగా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్లు:1. యుజ్వేంద్ర చహల్ %-% 206 వికెట్లు (161 ఇన్నింగ్స్‌లు) 2. పియూష్ చావ్లా



%-% 192 వికెట్లు (191 ఇన్నింగ్స్‌లు) 3. డ్వేన్ బ్రావో %-% 183 వికెట్లు (158 ఇన్నింగ్స్‌లు) 4. భువనేశ్వర్ కుమార్ %-% 183 వికెట్లు (178 ఇన్నింగ్స్‌లు) 5. రవిచంద్రన్ అశ్విన్ %-% 183 వికెట్లు (211 ఇన్నింగ్స్‌లు) 6. సునీల్ నరైన్ %-% 181 వికెట్లు (177 ఇన్నింగ్స్‌లు)

ఈ జాబితాలో భువనేశ్వర్ కుమార్, బ్రావో, రవిచంద్రన్ అశ్విన్ సమంగా ఉన్నా, భువీ తక్కువ ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించడం ప్రత్యేకమైన విషయం. ఇక భువీ తన ఫామ్ కొనసాగిస్తే, ఈ లీగ్‌లో అత్యధిక వికెట్ల వేటలో మరింత పైకి వెళ్లే అవకాశం ఉంది.

ఈ అరుదైన భువనేశ్వర్ రికార్డు ఐపీఎల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది. ప్రస్తుతం %=జదీ%-గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో అతడి అద్భుతమైన ప్రదర్శన ఫ్యాన్స్‌ను ఉత్సాహపరుస్తోంది. భువీ ఇప్పటికీ భారత క్రికెట్‌కు విలువైన బౌలర్ అని ఈ రికార్డుతో మరోసారి రుజువయ్యింది!

ఇరుజట్ల ప్లేయింగ్-11

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: రజత్ పాటిదార్ (కెప్టెన్), ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, యశ్ దయాల్.

ఇంపాక్ట్ ప్లేయర్స్: సుయాష్ శర్మ, రసిఖ్ దార్ సలామ్, మనోజ్ భాండాగే, జాకబ్ బెతేల్, స్వప్నిల్ సింగ్.

గుజరాత్ టైటాన్స్: శుభ్‌మాన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్, షారుక్ ఖాన్, రాహుల్ తెవాటియా, అర్షద్ ఖాన్, రషీద్ ఖాన్, సాయి కిషోర్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ.

ఇంపాక్ట్ ప్లేయర్స్: మహిపాల్ లోమ్రోర్, గ్లెన్ ఫిలిప్స్, అనుజ్ రావత్, వాషింగ్టన్ సుందర్, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్.

# యూపీ స్కామ్‌లో చిక్కుకున్న షమీ సోదరి

భారత వెటరన్ పేసర్ మహ్మద్ షమీ పేరు అనుకోకుండా వివాదంలోకి వచ్చింది. తన కుటుంబ సభ్యులు స్కామ్ కు పాల్పడినట్లుగా తేలడంతో, షమీ పేరును యూస్ చేసి వార్తా కథనాలు ప్రచురితమవుతున్నాయి. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ లోని అమ్రోహాలో జరిగింది. తాజాగా దీనిపై అధికారులు, పోలీసులు విచారణ చేస్తున్నారు. ఇంతకీ ఏం జరిగిదంటే.. యూపీలోని అమ్రోహాలో షమీ సోదరి షబీనా నివాసం ఉంటోంది. అయితే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేయకుండానే షబీనా కుటుంబం డబ్బులు తీసుకుంటోందని వెలుగులోకి వచ్చింది. దీనిపై విచారణ జరిపిన అధికారలకు ఇవి నిజమేనని తెలిసింది. దీంతో షబీనా, ఆమె భర్త ఘజన్వీ, ఆమె బావలు ఆమిర్ సుహైల్, నస్రుద్దీన్, షేక్ లతోపాటు ఈ స్కామ్ కి ప్రధాన సూత్రధారి అయిన షబీనా అత్త, ఆ గ్రామ పెద్ద గులే ఆయేషా, అమె కొడుకులు, కూతుర్లపై కేసు నమోదు చేయమని జిల్లా మెజిస్ట్రేట్ నిధి గుప్తా వాట్స్ అదేశించారు. నిజానికి ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేయనప్పటికీ, షబీనా అండ్ కో అంతా 2021 నుంచే జాబు కార్డుల్లో పేరు నమోదు చేసుకుని, నిధులు తీసుకుంటున్నట్లు తేలింది. ఇదంతా షబీనా అత్త ఆయేషా పర్యవేక్షణలోనే



జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఎంతమొత్తం దుర్వినియోగం అయింది మాత్రం తెలియడం లేదు. అయితే ఈ నిధులను తిరిగి వారి నుంచి రాబట్టడానికి ప్రయత్నిస్తామని అధికారులు చెబుతున్నారు. దీనిపై లోతైన విచారణ చేస్తున్నామని, త్వరలోనే ఇది కొలిక్కి వస్తుందని పేర్కొన్నరు. ఇక ఈ స్కామ్ లో అధికార్ల పాత్రపైన దర్యాప్తు జరుగుతోంది. స్థానిక విలేజ్ డెవలప్మెంట్ అధికారి, అసిస్టెంట్ ప్రొగ్రామ్ ఆఫీసర్, ఆపరేటర్, గ్రామ్ ప్రధాన్, ఆమె అనుచరులపైనా దర్యాప్తు జరుగుతోందని సమాచారం. ఇక తాజా ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది.

ఒక ఇండియన్ క్రికెటర్ కుటుంబ సభ్యులు ఇలాంటి స్కామ్ కు ఎలా పాల్పడ్డారాని సోషల్ మీడియాలో నెటిజన్లు తిట్టి పోస్తున్నారు. ఇక, షమీ వ్యక్తిగత జీవితం కూడా ఇబ్బందులో ఉన్న సంగతి తెలిసిందే. అతని భార్య ఇష్రాత్ జహాన్.. షమీపై ఫిక్సింగ్ ఆరోపణలు సహా చాలా చేసి, విడాకులకు ప్రయత్నిస్తోంది. అలాగే అతడు, అతని కుటుంబ సభ్యులపై డొమెస్టిక్ వైలెన్స్ కేసులు పెట్టినట్లు సమాచారం. షమీ ఏకైకా కుమార్తె కూడా ఇష్రత్ ఆధీనంలోనే ఉంది. 2023లో గాయం బారిన పడి, గతేడాదే టీమిండియా లోకి అడుగు పెట్టిన షమీ.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత తుది జట్టులో సభ్యునిగా ఉన్నాడు. ఐపీఎల్లో తన ప్రస్తుతం సన్ రైజర్స్ హైదరాబాద్ తరఫున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. గురువారం డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా సన్ రైజర్స్ మ్యాచ్ ఆడనుంది.

## విరాట్ వేలి గాయం పెద్దదేమీ కాదు

**ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్ వివరణ**

**సిరాజ్ ను రిటైన్ చేసుకోనందుకు బాధ లేదు**

గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్ సందర్భంగా గాయపడిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి సంబంధించిన అప్డేట్ వచ్చింది. ప్రస్తుత తన పరిస్థితిని గురించి ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్ వివరించాడు. విరాట్ కి అయిన వేలి గాయం పెద్దదేమీ కాదని, ప్రస్తుతం తాను ఫైన్ గానే ఉన్నాడని వ్యాఖ్యానించాడు. ఇక చిన్నస్వామి స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లక 169 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ లియామ్ లివింగ్ స్టన్ (40 బంతుల్లో 54, 1 ఫోర్, 5 సిక్సర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం గుజరాత్ ఛేదనను 17.5 ఓవర్లలో 2 వికెట్లకు 170 పరుగులు చేసి, పూర్తి చేసింది. బ్యాటర్ జోస్ బట్లర్ (39 బంతుల్లో 73 నాటౌట్, 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక ఫిఫ్టీతో చెలరేగాడు. తాజా విజయంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్-4కి ఎగబాకింది. నిజానికి ఆర్సీబీ తరఫునే సిరాజ్ కు గుర్తింపు వచ్చింది. ఐపీఎల్లో ఆడిన తరవాత కోహ్లీ ప్రోత్సాహంతో జాతీయ జట్టు వరకు చేరుకున్నాడు. ఇక గతేదాడి వేలంలో సిరాజ్ ను ఆర్సీబీ రిటైన్ చేసుకోలేదు. దీంతో గుజరాత్ టైటాన్స్ తనను వేలంలో దక్కించుకుంది. ఇక బెంగళూరులో ఆడిన అనుభవం ఉన్న సిరాజ్.. పరిస్థితులను బాగా ఉపయోగించుకుని మూడు వికెట్లు సాధించాడు. దీంతో గుజరాత్ ఈ మ్యాచ్ లో పై చేయి సాధించింది. సిరాజ్ ను రిటైన్ చేసుకోనందుకు బాధేమీ లేదని, ప్రస్తుతమున్న బౌలింగ్ లైనప్ తో హేపీగానే ఉన్నామని ఫ్లవర్ తెలిపాడు. పవర్ ప్లేలో దూకుడుగా ఆడబోయి, ఆర్సీబీ బొక్కాబోర్లా పడింది. వేగంగా పరుగులు సాధించాలని చూసి, నాలుగు వికెట్లన పవర్ ప్లేలో కోల్పోయామని, అదే దెబ్బకొచ్చిందని ఫ్లవర్ తెలిపాడు. ఇక జీటీ మాత్రం.. ఛేదనలో నింపాదిగా ఆడి, వికెట్లను కాపాడుకుని, చివర్లో విజృంభించిందని ప్రశంసించాడు.

ఇక ఈ మ్యాచ్ లో ఫలితం ద్వారా టోర్నీలో ఆర్సీబీ తొలి పరాజయాన్ని ఎదుర్కొంది. మరోవైపు జీటీ మాత్రం రెండో విజయాన్ని సాధించింది. ప్రస్తుత పాయింట్ల పట్టికను పరిశీలించినట్లయితే తాజా ఫలితంతో ఆర్సీబీ టాప్ ప్లేస్ నుంచి మూడో స్థానానికి దిగజారింది. గుజారత్ టైటాన్స్ నాలుగో ప్లేస్ ను దక్కించుకుంది. ఇక గురువారం మాజీ చాంపియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్, డిఫెండింగ్ చాంపియన్స్ కోల్కతా నైట్ రైడర్స్ తో తలపడ్నుతుది. గతేడాది ఆడిన మూడు మ్యాచ్ ల్లో కోల్ కతానే నెగ్గింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609